# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను



ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :450 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 09 సెప్టెంబర్ 2024

Digital Edition


## జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు.

### జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

ప్రజా గొంతుక డెస్క్



జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి అన్నారు. తమ ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించిందని తెలిపారు. ఆదివారం రవీంద్రభారతిలో జే.ఎన్. జే. హౌసింగ్ సొసైటీకి ఇళ్ల స్థలాల పంపిణీ కార్యక్రమం సీఎం పాల్గొని లబ్దిదారులకు భూమి స్వాధీన పత్రాల అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ మాట్లాడారు.జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు. వారి సంక్షేమం కోరుతూ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆనాడు వైఎస్సార్ నిర్ణయం తీసుకున్నారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి శశబిషలు లేవు. మీ సమస్యకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోంది. వృత్తిపరమైన గౌరవాన్ని ఎవరూ పెంచరు. అది మనకు మనమే పెంచుకోవాలి. ప్రజాభిప్రాయం, జర్నలిస్టుల సూచనలతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఆనాడు రాజాకీయ పార్టీలు సిద్ధాంత భావజాల వ్యాప్తి కోసమే పత్రికలు ఏర్పాటు చేసుకునేవి. కానీ ఈరోజుల్లో ఉన్మాద ధోరణితో వ్యవహరించే పరిస్థితులు దాపురించాయి. కొందరు చేసే పనులతో జర్నలిస్టులందరికీ చెడ్డపేరు వస్తోంది. కొంతమంది జర్నలిస్టు పదం అర్థాన్నే మార్చేస్తున్నారు. అలాంటి వారిని నియంత్రించే బాధ్యత మీపైనే ఉంది.చూసుకునే బాధ్యత మా ప్రభుత్వానిది. భాష విషయంలోనూ కొన్ని పత్రికలు గీత దాటుతున్నాయి.ముఖ్యమంత్రివ్యవహరిస్తున్నారు.హెూదానూఅవమానపరిచేలా కేవలం రాజకీయ పార్టీల యజమానులను రక్షించేందుకే వారు ప్రాధాన్యతనిస్తున్నారు. అలాంటి వారిపై తీసుకునే చర్యలనునిజమైనజర్నలిస్టులు ఆపాదించుకోవద్దు. నిజమైన జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. ఆరోగ్య భద్రత కార్డులు, అక్రిడేషన్ ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం మీడియా అకాడమీ కొత్త విధి విధానాలు తయారు చేయాలని ఆదేశిస్తున్నా.వాటికి కేబినెట్ ఆమోదం తెలిపే బాధ్యత మేం తీసుకుంటాం. తెలంగాణకు టూరిజం, ఎనర్జీ, స్పోర్ట్స్ పాలసీలు లేవు. గత పదేళ్లుగా తెలంగాణకు అసలు పాలసీలే లేవు. మేం మీలో ఒకరమే.. మీ సమస్యలు పరిష్కరించే బాధ్యత మాదే. మీడియా అకాడమీకి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి రూ.10కోట్లు ఇస్తున్నా. ఇళ్ల స్థలాల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దు. అర్హులైన వారిని ఫ్యూచర్ సిటీలో భాగస్వాములను చేస్తాం. ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో మనందరం భాగస్వాములమవుదాం" అని అన్నారు.

## కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన

ప్రజా గొంతుక డెస్క్



హైదరాబాద్ మహా నగరంలో చెరువులసంరక్షణ, అక్రమ నిర్మాణాల కూల్చివేతలే లక్ష్యంగా హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ(హైడ్రా) దూసుకెళ్తోంది. ఇప్పటికే హైడ్రా పలు అక్రమ నిర్మాణాలను కూల్చివేసింది. ఈ నేపథ్యంలో కూల్చివేతలపై హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ కీలక ప్రకటన చేశారు. నివాసం ఉంటున్న గృహాలను కూల్చబోమని చెప్పారు.ఆదివారం అక్రమ నిర్మాణాల కూల్చివేతల సందర్భంగా హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ.. 'ఎన్టీఎల్, బఫర్ జోన్లో ఇప్పటికే నిర్మించి, అందులో ఎవరైనా నివాసం ఉంటే అలాంటి నివాసాలను కూల్చివేయం. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంటే మాత్రమే నిర్మాణాలను కూల్చేస్తాం అన్నారు.ఆదివారం అక్రమ నిర్మాణాల కూల్చివేతల సందర్భంగా హైడ్రా కమిషనర్ మాట్లాడుతూ.. 'ఎన్టీఎల్, బఫర్ జోన్లో ఇప్పటికే నిర్మించి, అందులో ఎవరైనా నివాసం ఉంటే అలాంటి నివాసాలను కూల్చివేయం. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉంటే మాత్రమే నిర్మాణాలను కూల్చేస్తాం. మల్లంపేట చెరువులో కూల్చివేస్తున్న భవనాలు నిర్మాణదశలో ఉన్నాయి. బఫర్జోన్లో అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారు.సున్నం చెరువులో నిర్మించిన కొన్ని షెడ్లు వాణిజ్యపరంగా వినియోగిస్తున్నారు. గతంలో కూడా వాటిని కూల్చేశారు. మళ్లీ నిర్మాణాలు చేపట్టడంతోనే ఇప్పుడు కూల్చివేస్తున్నాం. బిల్డర్ విజయలక్ష్మిపై క్రిమినల్ కేసులు నమోదు చేశాం. ఎన్టీఎల్, బఫర్ జోన్లో ఉన్న స్థలాలు, ఇళ్లు మాత్రం కొనుగోలు చేయకండి అని ప్రజలకు సూచించారు.మరోవైపు.. హైడ్రా ఆదివారం ఉదయం మల్లంపేట్లోని లక్ష్మీ శ్రీనివాస కన్స్ట్రక్షన్ విల్లాలో కూల్చివేతలు చేపట్టింది. అలాగే, సంగారెడ్డి జిల్లా అమీన్పూర్ మున్సిపాలిటీలోని హెచ్ఎంటీ కాలనీ, వాణీనగర్లో అక్రమ నిర్మాణాలను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు. రెవెన్యూ, మున్సిపల్ అధికారుల సహాయంతో పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు కొనసాగుతున్నాయి.

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి నిరసన సెగ...

ప్రజా గొంతుక డెస్క్



ఖమ్మం జిల్లాలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి నిరసన సెగ తగిలింది. వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పర్యటిస్తున్న కిషన్ రెడ్డికి వరదలకు తాము సర్వం కోల్పోయినా కేంద్రం నుంచి తమకు ఎలాంటి సహాయ సహకారాలు అందలేదని నిలదీశారు వరద బాధితులు.దీంతో పొంగులేటి వారికి నచ్చ జెప్పారు అనంతరంకిషన్ రెడ్డి,, పొంగులేటి, ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్ రెడ్డి. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఖమ్మం బాధితుల కోసం అదనపు డిజాస్టర్ నిధులు తీసుకువస్తానని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటించారు.వరద ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని..వరద బాధితులు కష్టాల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను తప్పకుండా ఆదుకుంటుందని... క్షణాల్లో వచ్చిన భారీ వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని వెల్లడించారు.స్టేట్ డిజాస్టర్ నిధులతో వరద బాధితులను ఆదుకోవాలని..ఇది ప్రకృతి వైపరీత్యం. కలిసికట్టుగా అందరూ నడవాలని కోరారు. మరోసారి తుఫాన్ ముప్పు నేపథ్యంలో అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని.. పార్టీ తరఫున వరద బాధితులకు తాత్కాలికంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.వరద బాధితులను ఆదుకోవడానికిసామాజిక సంస్థలు స్వచ్ఛంద సంస్థలు కలిసిరావాలని.. రాష్ట్ర ప్రభుత్వ నుండి నివేదికవచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో నిధులుఅందిస్తామని ప్రకటించారు. ఎస్ డి ఎఫ్ నిధులనుగత ప్రభుత్వం సరిగ్గావినియోగించుకోలేదు.. యుటిలైజేషన్సర్టిఫికెట్ కూడా ఇవ్వలేదని తెలిపారు.అంతకుముందు ఖమ్మం ధంసలాపురంలోని ఓ ఫంక్షన్ హాల్ లో వరద బాధితులకు నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.వరద ప్రాంతాల్లో ప్రజల పరిస్థితి దయనీయంగా ఉందని..వరద బాధితులు కష్టాల్లో ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం వరద బాధితులను తప్పకుండా ఆదుకుంటుందని... క్షణాల్లో వచ్చిన భారీ వరద తీవ్ర నష్టాన్ని మిగిల్చిందని వెల్లడించారు.స్టేట్ డిజాస్టర్ నిధులతో వరద బాధితులను ఆదుకోవాలని..ఇది ప్రకృతి వైపరీత్యం. కలిసికట్టుగా అందరూ నడవాలని కోరారు. మరోసారి తుఫాన్ ముప్పు నేపథ్యంలో అధికారులు రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని.. పార్టీ తరఫున వరద బాధితులకు తాత్కాలికంగా నిత్యవసర వస్తువులు పంపిణీ చేస్తున్నామని ప్రకటించారు.

## జగన్ పై ఏపీ హెూం మంత్రి అనిత ఆగ్రహం

ప్రజా గొంతుక డెస్క్



ఆంధ్రప్రభ స్మార్ట్, ఎన్టీఆర్ జిల్లా బ్యూరో :ఏపీలో భారీవర్షాలు, వరదలతో నష్టంపై మాజీ సీఎం జగన్ తన పేటీఎం బ్యాచ్తో విష ప్రచారం చేస్తున్నారని హెూంమంత్రి వంగలపూడి అనితవిమర్శించారు.ఆదివారం విజయవాడలో మీడియా మాట్లాడుతూ.. తొమ్మిదిరోజులుగా విజయవాడ నగరంలోని పలు ప్రాంతాలు జగదిగ్బందంలో చిక్కుకోగా ప్రభుత్వం, మంత్రులు నిద్రాహారాలు మాని ప్రజలకు అండగా నిలిచామని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు అనుక్షణం విపత్తుపై అప్రమత్తం చేస్తూ కాలనీల్లో పర్యటిస్తూ బాధితులను పరమార్శించారని గుర్తు చేశారు.బాధితులకు ఆహారం, నీరు, పాలు అందించామని వివరించారు. అయితే వైసీపీ అధినేత జగన్ సొంత డబ్బుతో కనీసం పులిహెూర ప్యాకెట్ కూడా ఇవ్వలేదని, బెంగళూరులో కూర్చుని పులిహెూర కబుర్లు మాత్రం చెబుతున్నారని ఆరోపించారు. పట్టుమని 20 నిమిషాలకు కూడా బాధితుల వద్ద గడపలేదని విమర్శించారు.

## భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్ లు

ప్రజా గొంతుక డెస్క్



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు కురుస్తున్నందున ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను అప్రమత్తం చేశారు. కలెక్టర్లతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన సీఎం.. ఆయా జిల్లాల్లో పరిస్థితులు, నమోదైన వర్షపాతం వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత పరిస్థితులు, తీసుకుంటున్న చర్యలు, సన్నద్ధతను కలెక్టర్లు చంద్రబాబుకు వివరించారు. జిల్లాలో నమోదైన వర్షపాతాన్ని అంచనా వేసుకుని ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. ఆదివారం, సోమవారం కూడా పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని, ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాల ప్రభావం కనిపిస్తోందన్నారు.ఏలేరు రిజర్వాయర్కు ఎక్కువ వరద వచ్చే అవకాశం ఉన్నందున ప్రాజెక్టు స్టోరేజ్ కెపాసిటీని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని ఆదేశించారు. ప్రాజెక్టుల్లోకి వచ్చే ఇన్ఫ్లో, ఔట్ ఫ్లో బ్యాలెన్స్ చేసుకుని ప్రాజెక్టుల నిర్వహణ చేపట్టాలన్నారు.పరిస్థితి తీవ్రతను బట్టి సహాయం కోసం సెంట్రల్ కంట్రోల్ టీమ్ను సంప్రదించాలన్నారు. ఏజెన్సీలో భారీ వర్షాలు, వాగులు వంకల పరిస్థితిపై అధికారులు నిరంతరం సమాచారం తెప్పించుకోవాలని సూచించారు. ఎగువ ప్రాంతాల నుంచి వరద వస్తే ఒక జిల్లా నుంచి మరో జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. వరద, భారీ వర్షాలపై ప్రజల ఫోన్లకు అలర్ట్ మెసేజ్ లు పంపించాలని తెలిపారు. వాగులు, వంకలు దాటే సమయంలో ప్రజలు ప్రమాదాల బారిన పడకుండా ఆంక్షలు విధించాలని ఆదేశించారు. వినాయక నిమజ్జనానికి వెళ్లి ప్రమాదం బారినపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా కేశినేని

ప్రజా గొంతుక డెస్క్

ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా విజయవాడ పార్లమెంటు సభ్యుడు కేశినేని శివనాద్ ఎన్నికయ్యారు. గత కార్యవర్గం మూకమ్మడిగా రాజీనామాలు చేసిన నేపథ్యంలో ఇటీవల నిర్వహించిన ఏసిఏ నూతన కమిటీ ఎన్నికకు సంబంధించి రిటర్నింగ్ అధికారిగా మాజీ ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ వ్యవహరించారు. ఏ సి ఏ నూతన పాలకవర్గానికి ఎంపీ కేసినేని చిన్ని అధ్యక్షుడిగా, బోర్డులోనే ఇతర పదవులకు సంబంధించి పానెల్ సభ్యుల ఎన్నికను నిర్వహించారు.అయితే ఏసీఏకు నామినేషన్ల కు సంబంధించి ఎంపీ కేసునేని శివనాద్ ప్యానల్ తప్పా, ఇంకెవరు పోటీకి ముందుకు రాలేదు. దీంతో ఏసీఏ నూతన అధ్యక్షుడిగా ఎంపీ కేశినేని శివనాద్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి నిమ్మగడ్డ రమేష్ ఆదివారం ప్రకటించారు. అలాగే ఏసీఏ ప్యానల్ కు సంబంధించి కేశినేని శివనాద్ ప్యానల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

## ప్రశాంత వాతావరణం లో పండుగ జరుపుకోవాలని. మద్దికుంట వి డి సి. ఒరగంటి నారాయణ.పిలుపు

గణేష్ యూత్ మండపల సభ్యులకు సూచన ఎలాంటి అవంచానియా సంఘటనలు జరగకుండ జాగ్రత్త వహించాలి. పోలీస్ శాఖ వారి ఆదేశాలు పాటించాలి

ప్రజా గొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్. 08.24 /రామారెడ్డి



రామారెడ్డి మండల లోని వివిధ గ్రామాల్లో.మద్దికుంట గ్రామం లో గణనాథులు కొలువుదీరారు వినాయక మండపాల వద్ద గణపతి దేవుడు తొమ్మిది రోజులు పూజలు అందుకోనున్నారు భక్తులు భక్తి శ్రద్దలతో ఒక నిష్టతో పూజించే దేవుడు గణపతి దేవుడు తొమ్మిది రోజులు ఒక పొద్దుతో నవగ్రహాల పూజలు చేస్తారు రామారెడ్డి మండలం మద్దికుంట లో జై శ్రీరామ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని మండపం వద్ద స్వామివారికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో . పెద్దమనుషులు యువకులు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా సత్తెనపల్లి రామకృష్ణ వర్ధంతి

ప్రజా గుంతకల్ న్యూస్//బోనకల్ ప్రతినిధి మంద అశోక్



సత్తెనపల్లి రామకృష్ణ 25వ వర్ధంతిని బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీస్ నందు ఆదివారం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ 2000 సం"లో విద్యుత్తు చార్జీలు విపరీతంగా పెంచిన రాష్ట్ర ప్రభుత్వంపై సిపిఎం ఆధ్వర్యంలో చలో హైదరాబాదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఆ ఉద్యమంలో ఉద్యమకారులపై రాష్ట్ర ప్రభుత్వం గుర్రాలతో తొక్కించి, పోలీసులతో విచక్షణారహితంగా కొట్టించారని ఉద్యమంలో సత్తెనపల్లి రామకృష్ణ మరణించారని అనేకమంది గాయాలతో శాశ్వత వికలాంగులుగా మారారని,ఆ ఉద్యమం చరిత్రలో మర్చిపోలేనిదని ఆనాటి ఉద్యమ జ్ఞాపకాలను తెలియజేశారు. అనంతరం సత్తనపల్లి రామకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం బోనకల్ మండల కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు,గిరిజన సంఘం జిల్లా నాయకులు గుగులోతు పంతు, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బంధం శ్రీనివాసరావు, బోనకల్ మాజీ సర్పంచ్ భూక్య జాలు, మండల కమిటీసభ్యులు తెల్లాకుల శ్రీనివాస్, ఏసుపోగు బాబు,మోటమర్రి శాఖ కార్యదర్శి పిక్కల సీతారాములు, ఉప్పర శ్రీను నివాళులర్పించారు.

## చాగాపురంయాదవ, సంఘం ఆధ్వర్యంలో...



ఘనంగా,వినాయకచవితివేడుకలు...

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లాఅలంపురం,నియోజకవర్గంఇటిక్యాలమండలంచాగాపురంగ్రామం లో యాదవుల కుల దేవత అయిన శ్రీశ్రీశ్రీ కాళికామాత,ఆలయము నందు ప్రతిష్టించిన వినాయక విగ్రహానికి చాగాపురం యాదవ సంఘం ఆధ్వర్యంలో (2) వ రోజు (ఆదివారం) పూజారి. రుద్రయ్యఆధ్వర్యంలో,ప్రాతఃకాలమునందే,ఘనంగాపూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదములు,అందజేశారు. అనంతరం ఉదయం భక్తులకు,సేవాకార్యకర్తలకుఉదయంటిఫిన్(బొరుగుల ఉగ్గాని) వితరణ చేశారు. మధ్యాహ్నం పూజల అనంతరం యాదవ సంఘం ఆధ్వర్యంలో సిరాపురిప్రసాదం,బజ్జీలు, చిత్రన్నం, అన్నం, సాంబారు, ఆలుగడ్డ, పప్పు,మొదలైనవంట కాలు చేసి,వినాయక స్వామికి నివేదన చేసి అనంతరం గ్రామస్తులకు పెద్దఎత్తున,ఘనంగాఅన్నదానం,నిర్వహించారు. రాత్రికి,భజనకార్యక్రమం ఉంటుందనివారు,తెలియజేశారు. మూడవరోజుసోమవారంన,వినాయకుని, నిమజ్జనం ఉంటుందని యాదవసంఘంసోదరులు తెలియజేశారు. ఈకార్యక్రమంలోయాదవసంఘంసోదర,సోదరీమణులు, గ్రామస్తులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డెంగ్యూ జ్వరానికి జాగ్రత్త పాటించండి

కొబ్బరి నూనెను మీ మోకాళ్ల నుండి మీ కాలి వరకు రాయండి
ఉదయం నుంచి రాత్రి వరకు యాంటీబయాటిక్ పొరలా ఇది పనిచేస్తుంది
డాక్టర్ జానకిరామ్ చౌహన్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో మాజీ సర్పంచ్, డాక్టర్ జానకిరామ్ చౌహన్ వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని మండల,గ్రామ ప్రజలకు డెంగ్యూ జ్వరం విస్తరిస్తరించడం వల్ల తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం విస్తరిస్తోంది కాబట్టి అలాంటి వారు కొబ్బరి నూనెను మీ మోకాళ్ల నుండి మీ కాలి వరకు రాయండి. ఇది ఉదయం నుంచి రాత్రి వరకు యాంటీబయాటిక్ పొరలా పనిచేస్తుందని సూచించారు. ముఖ్యంగా డెంగ్యూ దోమ మోకాలి ఎత్తు కంటే ఎక్కువ ఎగరదు. ఎవరైనా డెంగ్యూతో బాధపడుతున్నట్లయితే,పచ్చి యాలకుల గింజలను నోటికి రెండు వైపులా ఉంచుకోవాలని తెలిపారు. వాటిని నమలకుండా జాగ్రత్త వహించండి. ఖాళీ నోటిలో ఉంచడం ద్వారా,రక్త కణాలు నార్మల్గా మారతాయి మరియు ప్లేట్లెట్స్ వెంటనే పెరుగుతాయని అన్నారు. ఈ విదంగా పాటిస్తే డెంగ్యూ వ్యాధిని 48 గంటల్లో నిర్మూలించవచ్చని తెలిపారు. ఎవరైనా డెంగ్యూ లేదా సాధారణ జ్వరం కారణంగా ప్లేట్లెట్స్ తక్కువగా ఉంటే,హోమియోపతి ఔషధంగా ఇది ఉపయోగ పడుతుందని అన్నారు. ఇది యుపటోరియం పర్ఫ్యాయం 200 లిక్విడ్ డైల్యూషన్ హోమియోపతి ఔషధం,ప్రతి 2-2 గంటలకు సాదా నీటిలో 3 లేదా 4 చుక్కలు వేసి 2 రోజులు మాత్రమే త్రాగాలని సూచించారు.

## వినాయకుని పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి :

శివంపేట.ప్రజాగొంతుక న్యూస్, సెప్టెంబర్ 8:



మెదక్ జిల్లా. శివంపేట మండలం,గోమారం గ్రామంలో తన నివాసం ముందర గత 51 సంవత్సరలుగా యంగ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసున్న వినాయక విగ్రహం వద్ద పూజ కార్యక్రమంలో పాల్గొని ప్రతేక పూజ కార్యక్రమంలో కుటుంబ సామేతగా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న యంగ్ యూత్ అసోసియేషన్ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తపస్ మండల నూతన కమిటీ ఎన్నిక మెదక్ :

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 8 :



తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)మెదక్ మండల శాఖ అధ్యక్షులుగా మెరుగు నరేందర్ (ఎస్ ఎ. బయాలజికల్ సైన్స్ )- జడ్.పి.హెచ్.ఎస్ మక్త భూపతిపూర్, ప్రధాన కార్యదర్శిగా నాయిని సత్యనారాయణ ( ఎస్ ఎ. సోషల్ - జడ్.పి.హెచ్.ఎస్ మాచారం ) లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తపస్ మెదక్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం, చల్లా లక్ష్మణులు తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నరేందర్ ,సత్యనారాయణ లు మాట్లాడుతూ తమను ఎన్నుకున్నందుకు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మెదక్ మండలంలో తపస్ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,సంఘము యొక్క రాష్ట్ర, జిల్లా శాఖ ఆదేశాలను పాటిస్తూ, ఉపాధ్యాయులకు,విద్యారంగానికి అవసరమైన సేవలు అందిస్తామని తెలియజేశారు.

## బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.

ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

కేశంపేట మండల పరిధిలోని కొత్తపేట బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, నర్సింహ గౌడ్ తల్లి చనిపోవడంతో, దశదినకర్మ సందర్భంగా ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులంతా మనోధైర్యంతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ కామ్లేకార్ నవీన్ కుమార్, నాయకులు జగన్ రెడ్డి, నరేష్ యాదవ్, విజయ్,రమేష్, చుక్క శ్రీను, సురేష్ గౌడ్, చక్కరి బాలయ్య, పండరి గౌడ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.



## దంపుడు బియ్యం. ఆరోగ్యనికి ఎంతో మేలు

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. సెప్టెంబర్. 07.24



ఒకప్పుడు మన పూర్వికులు మొత్తం దంపుడు బియ్యాన్నే తినేవారు. అందుకే వాళు ౣ 100 సంవత్సరాలు జీవించేవారు. వారికి నరాల బలహీనత లేదు, తిమ్మిర్లు లేవు, ఎలాంటి ఆరోగ్య బలహీనత లేదు కారణం వారు దంపుడు బియ్యం తినేవారు. పూర్వకాలంలో వడ్లు రోకలితో దంచే వారు, అందువల్లనే ఆ బియ్యానికి దంపుడు బియ్యమని పేరు వచ్చింది. ఈ బియ్యంలో పైటోస్టిరాల్స్, బి-కాంప్లెక్స్ విటమిన్లు, ఖనిజ లవణాలు, పీచుతో పాటు సెలీనియం అధికంగా లభిస్తాయి. అందుకని ఆలస్యంగా జీర్ణం అవుతాయి. ఇది షుగర్ను అదుపులో వుంచుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలసటను దూరం చేస్తుంది. ఒక కప్పు దంపుడు బియ్యంలో ఉండే పోషకాలు......

క్యాలరీలు-17. కొవ్వు-1.8 గ్రాములు, సాచురేటెడ్ కొవ్వు-0.4 గ్రాములు,
మోనోఅన్ సాచురేటెడ్ కొవ్వు -0.6, పీచు -3.5, ప్రోటీన్లు-5 గ్రా,
కార్బొహైడ్రేట్లు-45 గ్రా?, కొలస్ట్రాల్ -0, సోడియమ్-10 ఎం.జి.
మ్యాంగనీస్ - 1.8మిగ్రా, మెగ్నీషియం-84మిగ్రా పాస్పరస్ - 162మిగ్రా,
సెలీనియం-19 మిగ్రా

ఇప్పటి రోజులలో దంచేవారు లేరు కాబట్టి, దంపుడు బియ్యం దొరకవు. రైస్ మిల్లులు వచ్చినప్పటి నుండి బియ్యాన్ని తెల్లగా ఫాలిష్ పట్టించి, దానిలో సారం లేకుండ చేసేస్తున్నారు. ఇలాంటి బియ్యం తినడం వల్లనే చాలామంది డైయాబెటీస్ బారిన పడుతున్నారు. కానీ మనం రైస్ కొనేటప్పుడు సింగిల్ పాలిష్ బియ్యాన్ని తీసుకోవచ్చు. ఇవి కూడా దాదాపుగా దంపుడు బియ్యం లాగే వుంటాయి. వాటిలో అన్ని పోషకాలు చూస్కుంటే డబుల్ ఫాలిష్ బియ్యం కన్నా ఎక్కువగా వుంటాయి. డైయాబెటీస్(షుగర్) వ్యాధి ఉన్నవాళ్లు సింగిల్ ఫాలిష్డ్ రైస్ తీసుకోవడమే మంచిది.

మీ ఆయుర్వేద వైద్యులు
డాక్టర్. శివశంకర్
8978621320

## ప్రజల సంక్షేమ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు .
కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, సంఘ సభ్యులు ఆదివారం కార్యాలయంలో వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మండపంలో మట్టి గణపతి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాలలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

## ఉద్యమకారుడి మృతి బాధాకరం

యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొని జైలు జీవితాన్ని గడిపిన నకిరేకల్ ముద్దుబిడ్డ మలిదశ ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి ఆదివారం పాముకాటుతో. మృతి చెందడం బాధాకరమని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు ఉద్యమకారుడు. మృతుడు లింగారెడ్డి తాను తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నల్లగొండ జిల్లా జైలులో 26 రోజులు గడిపిన ఆ జ్ఞాపకాలు. మరచిపోలేనివని ఆయన బాధతో ఆవేదన వ్యక్తం చేశారు ఉద్యమకారులకు న్యాయం జరుగుతున్నదని లోపే మృతి చెందడం ఉద్యమకారులకు తీరనిలోటని ఆయన అన్నారు

## గజ్వేల్ .సిద్దిపేటలో .చైతన్య యాత్ర విజయవంతం

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి



ఈనెల 27న తెలంగాణ ఉద్యమకాల ఫోరం ఆరవ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్. లో హరి హర కళాభవన్లో తెలంగాణ ఉద్యమకారులకు ఆత్మీయ ఘన సన్మాన కార్యక్రమం ఉన్నందున ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో గజ్వేల్ సిద్దిపేటలో ఆదివారం చైతన్య యాత్ర విజయవంతం కావడం పట్ల .ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి. మహిళా కమిటీ రాష్ట్ర అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి. ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్. నాయకులు గగన్ కుమార్. భాస్కర్. జానకి రెడ్డి మేకల మాధవి. గంధ మల్ల. మల్లమ్మ .కవిత. సునీత రెడ్డి. మంటి రమేష్. బాలయ్య. తదితరులు పాల్గొన్నారు



# బాట బాగుకోసం.... అంజయ్య యాదవ్ సహకారం

అయ్యావారిపల్లి, భీమారం గ్రామాల మధ్య నక్షబాట ఆధునీకరణ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ఆర్థిక సాయంతో ముండ్ల చెట్ల తొలగింపు
హర్షం వ్యక్తం చేసిన ఇరు గ్రామాల ప్రజలు
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





గ్రామాల మధ్య మెరుగైన రవాణా వ్యవస్థ ఉండాలనే సదుద్దేశంతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాటను చదును చేసి గ్రామాల ప్రజల మెప్పును పొందారు. ఫరూఖ్ నగర్ మండలం అయ్యావారిపల్లి, భీమారం గ్రామాల మధ్య చెరువు మీదుగా ఉన్న నక్ష బాటను ఇరు గ్రామాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో చదును చేసి ఆధునికరించారు. నిన్న ఈ రోజు జెసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లను,ముళ్ళ పొదలను తొలగించి, నల్ల మట్టిని వేసి చదును చేసి వాహనాల రాకపోకలకు అనువుగా బాటను బాగు చేశారు. అధికారంలో లేనప్పటికీ ప్రజలకు మంచి చేయాలనే మంచి ఆలోచనతో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు బాటను బాగు చేసేందుకు ముందుకు రావడం సంతోషకరమని ఇరు గ్రామాల ప్రజలు వారి పనితీరును కొనియాడుతున్నారు. గత కొన్ని రోజులుగా ఇరు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్రతరాయం కలిగిందని, ముఖ్యంగా పొలాల వద్దకు వెళ్లి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రజల సమస్యను గుర్తించి రోడ్డును బాగు చేయడం హర్షించదగ్గ విషయమని గ్రామ రైతులు సంతోషం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సేవలు మరువలేనివని అభిప్రాయపడ్డారు. ఫరూఖ్ నగర్ మండల బీఆర్ఎస్ పార్టీ మండల కార్యదర్శి భీమారం వీరేశం, అయ్యావారిపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీ రమేష్, గ్రామ అధ్యక్షుడు శివలు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో రోడ్డును బాగు చేయడంలో ప్రధాన పాత్ర పోషించారని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ అభినందించారు.

# సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగ 'తీజ్'

ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి కేశంపేట మండలం దేవుని గుడి తండాలో తీజ్ వేడుకలు హాజరైన పలువురు బీఆర్ఎస్ నాయకులు
ప్రజా గొంతుక /తెలంగాణ బ్యూరో



బంజారా,లంబాడీ సంస్కృతి సాంప్రదాయానికి చాటి చెప్పే పండుగలలో అతి ముఖ్యమైనది"తీజ్ పండుగ"అని ఎంతో వైభవోపేతంగా గిరిజనులు జరుపుకునే పండుగ,అన్ని వర్గాలకు ఆదర్శప్రాయమైనదని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. నియోజకవర్గ పరిధిలోని కేశంపేట మండలం దేవుని గుడి తండాలో తీజ్ పండుగ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డితో పాటు ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు రాంబాల్ నాయక్, షాద్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అంజిరెడ్డి, కొత్తపేట తాజా మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, ఇప్పలపల్లి తాజా మాజీ సర్పంచ్ ఆంజనేయులు, భూపాల్ రెడ్డి, జగన్ రెడ్డి, భద్రునాయక్, నోకియా నాయక్, హటియా నాయక్, రామస్వామి, శ్రీరాములు, శీను తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ మార్గదర్శకులు గురువులే

షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి గారు సామాజిక రుగ్మతల నిర్మూలనకు కృషి చేయాలి షాద్ నగర్ రెడ్డి మహిళా సేవా సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు భారీ సన్మానం హాజరైన ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి %శ్రీ
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో



ఈ ప్రపంచానికి మార్గదర్శకులు గురువులేనని, గురువు లేనిదే సమాజంలో రాణించలేమని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం షాద్ నగర్ పట్టణంలోని బుగ్గారెడ్డి గార్డెన్లో షాద్ నగర్ రెడ్డి మహిళా సేవా సమితి వారి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు, అంగన్ వాడిలకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాజీ జడ్పీటిసి విశాల్ శ్రవణ్ రెడ్డి, వెంకట్ రాం రెడ్డి, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి రాష్ట్రపతి, శాస్త్రవేత్తలు, కలెక్టర్లు, ఇంజనీర్లు ఎంతోమంది ఎదిగిన వారు ఉన్నారని గుర్తు చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డ్ స్వీకరించిన వారికి అభినందనలు తెలియజేశారు. మిగితా టీచర్లు వీరిని ఆదర్శంగా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికితీసి వారు ఎంచుకున్న రంగంలో రాణించేలా టీచర్లు కృషి చేస్తున్నారని కొనియాడారు. సామాజిక రుగ్మతలను పారద్రోల విధంగా విద్యార్థులను తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షురాలు అరుంధతి, మదన్ మోహన్ రెడ్డి, శంకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, పి వెంకట రామిరెడ్డి, రవీందర్ రెడ్డి,సురేష్ రెడ్డి, మధుకర్ రెడ్డి, దామోదర రెడ్డి లక్మి రెడ్డి, ఉమ రెడ్డి, మంజుల రెడ్డి, సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలోని విద్యానగర్ కాలని చౌటుప్పల్ రాణి రుద్రమదేవి సంగం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహించారు .మొదటిరోజు పూజా కార్యక్రమం సందర్భంగా చౌటుప్పల్ పురపాలక చైర్మన్ రెడ్డి రాజు విచ్చేసి పూజా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమం నిర్వాహక అధ్యక్షురాలు శ్రీమతి పోలోజు శ్రీలత శ్రీనివాస్ చారి దంపతుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు గత సంవత్సరం నుండి రాణి రుద్రమదేవి సంఘం విద్యానగర్ కాలని లో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పురపాలక చైర్మన్ మాట్లాడుతూ మహిళలు తలుచుకుంటే ఏ కార్యక్రమమైనా సునాయసంగా నిర్వహిస్తారని ఈ గణపతి నవరాత్రులు కూడా ఆధ్యాత్మికంగా కాలనీలో కాకుండా చౌటుప్పల్ పుర ప్రాంతంలోని ఆదర్శవంతంగా కార్యక్రమాలు నిర్వహిస్తారని ఆశిస్తున్నాను ఈ సందర్భంగా మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలని నా వంతుగా చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో పాల్గొన్నవారు చౌటుప్పల్ పట్టణ ప్రముఖులు బొబ్బిల్ల మురళి, ముగుదాల రమేష్ గౌడ్, గుత్తికొండ ఉషారాణి, సొల్లేటి పద్మ, దాసోజు సంధ్య, పుట్టా రమణ, రాజశ్రీ, అరుణ, బొబ్బిళ్ళ సంధ్య, శమంతకమని, నీరజ, రాణి, బంతి, ఝాన్సీ, రమ్య, సరిత, నవ్య, ప్రశాంతి, రజని, ఈశ్వరి, ఉమారాణి, లక్ష్మి, నవనీత, పారిజాత, తదితర మహిళా భక్తులు పాల్గొన్నారు

# పెద్దులు అంతిమయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల లింగస్వామి తండ్రి ఉప్పల పెద్దలు ఆదివరంఆదివారం ఉదయం10:28 నిమిషాలకు స్వర్గస్తులైనారు. ఈ విషయం తెలుసుకున్న మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి ప్రధాత శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి పేదలకు వరం... హరికృష్ణ


ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు



సీఎం సహాయ నిధి చెక్కులు పేదలకు వరం లాంటిదని మండల కాంగ్రెస్ నాయకుడు బొలుసాని హరికృష్ణ అన్నారు నాగార్జున సాగర్ నియోజకవర్గం శాసనసభ్యులు కుందూరు జై వీర్ రెడ్డి సహకారంతో విడుదలైన తాణేథార్ పల్లి గ్రామానికి చెందిన సీఎంఆర్ఎఫ్ చెక్కులను మండలంలోని తాణేథార్ పల్లి గ్రామంలో బాదితులు గుర్రం లక్ష్మయ్య.బొమ్ము యాదమ్మ. ఉగ్గపల్లి లింగుస్వామి.ఆడెపు వెంకటమ్మ లకు సుమారు 74 వేల చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మాలే శ్రీనివాస్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ బొల్లు శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్ గ్రామసోషల్ మీడియా అధ్యక్షుడు బొడ్డు పల్లి నరేష్ కుమార్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుర్రం లక్ష్మణ్ యూత్ కాంగ్రెస్ నాయకుడు గుర్రం రవి తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో ఆర్యవైశ్య సంఘ ఆధ్వర్యంలో మహాగణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం భాద్రపద శుద్ధ చవితి మొదటి రోజు పూజా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చౌటుప్పల్ పురపాలక సంఘం చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొని పూజా కార్యక్రమం నిర్వహించారుఈ. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు.ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కామిశెట్టి చంద్రశేఖర్ నీ అభినందించారు. కార్యక్రమంలో పురపాలక వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్, సంద గల్ల విజయ సతీష్ గౌడ్ బొబ్బిళ్ళ మురళి, మోగుదాల రమేష్ గౌడ్, సర్వి నరసింహ గౌడ్, ఆర్యవైశ్య సంఘ పెద్దలు మంచి కంటి భాస్కర్ గుప్తా, సోమవారపు సత్తయ్య గుప్తా, దాచేపల్లి ప్రకాష్ గుప్తా, దాచేపల్లి శ్రీనివాస్ గుప్తా, నాంపల్లి శ్రీనివాస్ గుప్తా, తడకమల శ్రీనివాస్ గుప్తా, గట్టు రఘు రాములు, నీల రమేష్, నీల సత్యనారాయణ, సింగర్ కొండ శ్రీనివాస్, కామిశెట్టి వెంకటేశం, పొడుగు శ్రీనివాస్ గౌడ్, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, గట్టు సాయి కిరణ్ గుప్తా, సముద్రాల శంకరయ్య గుప్త, నాంపల్లి రమేష్ గుప్తా, మహిళా భక్తులు కామిశెట్టి శ్రీదేవి, దాచేపల్లి లక్ష్మి, సింగర్ కొండ శైలజ, సోమవారపు వెంకటమ్మ, తదితర భక్తులు పాల్గొన్నారు.

# త్రాగు నీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

పంచాయతీ కార్యదర్శిని కోరడం జరిగింది
రజక సంఘం జిల్లా కార్యదర్శి మోత్కూరు వెంకటేష్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో అంగడి బజార్ 13వ వార్డులో త్రాగు నీటి సమస్యతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రజక సంఘం జిల్లా కార్యదర్శి,మాజీ వార్డు మెంబర్ మోత్కూర్ వెంకటేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత రెండు రోజులుగా మిషన్ భగీరథ వాటర్ సక్రమంగా రాకపోవడం తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి, రెండు రోజుల నుండి నీటి సరఫరాకు తీవ్ర ఇబ్బంది ఏర్పడడంతో కాలనివాసులు, గ్రామస్తులు అనేక అవస్థలు పడుతున్నామన్నారు.కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి వార్డులో నీటి సమస్య పరిష్కరించాలని కోరడం జరిగింది.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

బ్లాక్ బి అధ్యక్షులు భరత్ కుమార్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండలం చెల్లపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకురాలు బెందూరి వెంకటమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్ వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతురాలి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగని ఎల్లయ్య, వెంకట్ రాములు,రాములు, వెంకటయ్య, దొమ్మ వెంకట్, కుటుంబ సభ్యులు ఉన్నారు.



# రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని గిరిజన విద్యార్థి సంఘం ప్రాంతీయ కార్యాలయంలో గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే భారీ వర్షాల కారణంగా విద్యార్థిని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.కళాశాలలకు వెళ్లే విద్యార్థులు వారి యొక్క రాకపోకలు సరిగా ఉన్నాయా లేదా చూసుకోవాలని తెలిపారు.బైకులపై ఎక్కువగా ప్రయాణించకూడదని ఎందుకంటే వర్షాల కారణంగా ఎక్కడికక్కడ రోడ్లు గుంతలుగా ఏర్పడ్డాయి కావున విద్యార్థులు తండావాసులు చూసి జాగ్రత్తగా స్కూళ్లకు చేరుకోవాలని అన్నారు.ఈ విషయంలో తల్లిదండ్రులు మరియు పాఠశాల కళాశాల యాజమాన్యం బాధ్యత వహించి విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేటట్టుగా చూసుకోవాలని గిరిజన విద్యార్థి సంఘం వికారాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ శ్రీనివాస్ నాయక్ అన్నారు.

# విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

46వ వార్డులో ఆంగోతు భావ్ సింగ్ ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం అభినందనీయం

వార్డు లో గణేష్ విగ్రహం వద్ద పూజలు నిర్వహించిన మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు జి, జగదీష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: సర్వ విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 46వ వార్డులో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆంగోతు భావ్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మాట్లాడారు. 46వ వార్డులో ఆంగోతు భావ్ సింగ్ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా గణేష్ ఉత్సవాలను నిర్వహించుకోవడం అభినందనీయమన్నారు. ఆ వినాయకుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ప్రజలు అష్ట ఐశ్వర్యాలు సుఖసంతోషాలతో తులతూగాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులు చిన్నారులతో ఫోటోలు సెల్ఫీలు దిగి వారిలో ఉత్సాహాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు ఆంగోతు బావు సింగ్, ప్రధాన కార్యదర్శి మద్దూరి సుధాకర్, కార్యవర్గ సభ్యులు పబ్బ ప్రకాష్, మడూరి ఉపేందర్, శ్రీరంగం కళ్యాణ్, చిట్టి పాక రాములు, బౌరోజు వెంకటేశ్వర్లు, నర్ర రాఘవరెడ్డి, ఉన్నం సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# పిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ నియామకం పట్ల హర్షం

పిల్లల మర్రి గౌడ సంఘం నాయకులు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: తెలంగాణ ప్రదేశ్ కమిటీరాష్ట్ర అధ్యక్షుడు గా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల పిల్లలమర్రి గౌడ సంఘం నాయకులు ఆదివారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలౌతాయని, పీసీసీ నూతన అధ్యక్షుడి నియామకంతో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు జెర్రిపోతుల సందీప్ ,రాపర్తి శ్రీనివాస్ ,సోమగాని సత్యనారాయణ, శ్రీనివాస్ ,ఎదులకంటి సైదులు , బొమ్మగని వెంకటయ్య,కోట్ల నవీన్ ,మేకపోతుల గోపి,రాచకొండ ఉపేందర,గంధంసిరి గణేష్ సంఘం నాయకులు పాల్గొన్నారు



# యానాల లింగారెడ్డి మృతి బాధాకరం

డాక్టర్ చెరుకు సుధాకర్

యాదాద్రి భువనగిరి సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర. సాధన లో భాగంగా మృతుడు యానాల లింగారెడ్డి అనేకసార్లు పోలీసుల లాటి.దెబ్బలు నిర్బంధాలు జైలు జీవితాలు గడిపిన వ్యక్తి అని ఉద్యమ జ్ఞాపకాలు గుర్తు.చేసుకుంటూ. ఉద్యమకారుడు యానాల లింగారెడ్డి లేని లోటు బాధాకరమని భగవంతుడు అతని ఆత్మకు శాంతి కలిగించాలని వేడుకుంటున్నామని తెలంగాణ ఉద్యమ నాయకుడు డాక్టర్ చెరుకు సుధాకర్ అన్నారు ఆదివారం మృతుడు లింగారెడ్డి మృతదేహం పై పూలమాలవేసి ఘనంగా నివ్వాలి. అర్పించారు



# ఉద్యమ సహచరుని కోల్పోవడం బాధాకరం

అనంతుల మధు యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

తెలంగాణ ఉద్యమ సహచరుడు కీర్తిశేషులు నకిరేకల్ ముద్దుబిడ్డ యానాల లింగారెడ్డి మృతి చెందడం పట్ల తెలంగాణ ఉద్యమ వేదిక నాయకులు అనంతుల మధు దిగ్భ్రాంతి.వ్యక్తం చేశారు ఉద్యమ సహచరుని కోల్పోవడం బాధాకరమని అన్నారు



# ట్రస్మ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకి సన్మానం

ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రేమ్సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల పట్టణంలో ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పటేల్ గార్డెన్ లో ట్రశ్మ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవంలో పాల్గొని ఉత్తమ ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించి బహుమతులు అందజేశారు..ఈ కార్యక్రమంలో కరీంనగర్ జూనియర్ కోర్ట్ సివిల్ జడ్జి ప్రీతి,ఉపాధ్యాయలు,టీచర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఘనంగా యువ నాయకుడు నవీన్ జన్మదిన వేడుకలు

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి

ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో

రంగా రెడ్డి జిల్లా కేశం పెట్ మండలం సంగెం యువ నాయకుడు కుమ్మరి నవీన్ జన్మదినం సందర్భంగా శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

కేశం పెట్ మాజీ జడ్పీటీసీ విశాల శ్రవణ్ రెడ్డి.



# మునగాలగ్రామంలోఉచిత మెగా వైద్య శిబిరం...



కాంగ్రెస్ పార్టీనాయకుడు లక్ష్మీనారాయణ రెడ్డి.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గద్వాల జిల్లా.

జోగులాంబగద్వాలజిల్లా,అలంపురంనియోజకవర్గం,ఇటిక్యాలమండలంమునగాలగ్రామం నందు,మాశారదహాస్పిటల్స్,మరియుఇన్స్టిట్యూట్ ఆఫ్ హెూలిస్టిక్ హెల్త్ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచితమెగావైద్యశిబిరం నిర్వహించడం జరిగింద నీ,కాంగ్రెస్,పార్టీనాయకుడుకొప్పుల.లక్ష్మీనారాయణ రెడ్డి తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నందు దాదాపు (370)మందికిపైగాపేషెంట్లకుజ్వరం,దగ్గు,వాంతులు, విరేచనాలు, కాళ్ల నొప్పులు, కడుపునొప్పి, గ్యాస్ ప్రాబ్లం మరియు ఇతర సమస్యలకు మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్.కొప్పుల.రాజశేఖర్,డాక్టర్. శైలజ డాక్టర్. వేద,హాస్పిటల్,వైద్యబృందం ఉచితంగా చెక్ ప్,చేసిచూడడం,ఉచితంగా సెలైన్లు మరియు మందులుఇవ్వడంజరిగిందనీ, అదేవిధంగా (280)మందికిపైగాఉచిత రక్తపరీక్షలు చేయడం జరిగిందనీ, గ్రామ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ నాయకులుకొప్పుల.లక్ష్మీనారాయణరెడ్డితెలియజేశారు.ఈ కార్యక్రమంలో మా శారద హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ కొప్పుల రాజశేఖర్, డాక్టర్ కొప్పుల శైలజ,డాక్టర్ వేద మరియు హాస్పిటల్ వైద్యసిబ్బంది, రామ మాజీ సర్పంచ్ కొప్పుల జయలక్ష్మి, కొప్పుల లక్ష్మీనారాయణ రెడ్డి, మరియు గ్రామ పెద్దలు తదితరులుపాల్గొన్నారు

# పద్మశ్రీ అవార్డు గ్రహీత డా కూరెళ్ళ విఠలాచారికి పౌర సన్మాన కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి //షేక్ షాకీర్//

విఠలాచారిపద్మశ్రీ అవార్డు గ్రహీత డా కూరెళ్ళ విఠలాచారి కి నల్గొండ విశ్వబ్రాహ్మణ కమిటీ హాల్ నందు పౌర సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో నిడమనూర్ మండల స్వర్ణకార సంఘం నుండి విఠలాచారి ని శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ విశ్వనాధుల రాణి రమేష్ చారి, కాసోజు కృష్ణమాచారి, కాలే వసంతరావు , తదితరులు పాల్గొనడం జరిగినది



# గ్రామాల్లో పడకేసిన ప్రజా ఆరోగ్యం

గ్రామాల్లో వెంటనే హెల్త్ క్యాంపులు నిర్వహించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య డిమాండ్

ప్రజా గొంతుక సెప్టెంబర్ 8 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి

గ్రామీణ ప్రాంతాలలో పడకేసిన ప్రజావైద్యం.ప్రజలు విష జ్వరాలతో అల్లాడిపోతుంటే ప్రభుత్వానికి పట్టదనని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని విమర్శించారు.ఆదివారం నాడు ములకలపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో గౌరీ నాగేశ్వరరావు అధ్యక్షతనలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని గ్రామీణ ప్రాంతాలలో దోమలు నివారణకు శానిటేషన్ పనులు తక్షణమే చేపట్టాలని డిమాండ్ చేశారు.జిల్లా వ్యాప్తంగా గ్రామాల్లో విష జ్వరాలతో ప్రజలు వణికిపోతున్నారని వెంటనే హెల్త్ క్యాంపులు నిర్వహించి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.విష జ్వరాలతో ప్రజలు పిట్టల్లా రాలిపోతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని,ఒక ప్రక్కన అధిక వర్షాలతో జానజీవనం కఠినంతరంగా వున్న విపత్కర పరిస్థితులలో ప్రజల ఆరోగ్యం పై కనీస బాధ్యత లేకపోతే తిరుగుబాటును ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల బ్లెడ్ టెస్టులు నిర్వహించాలని ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ వైద్యుల నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,పూకంటి రవికుమార్,నిమ్మల మధు,మాలోతు రావూజ,గొగ్గల రవికుమార్,గోపగాని లక్ష్మీ నరసయ్య,కుంజ రామ్మూర్తి,కీసరి వెంకట్రావు,తిరుపతమ్మ,వర్సా శ్రీరాములు,సున్నం ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



# ప్రైవేట్ టీచర్ వాసుకు కు పాన్ ఇండియా ఐకానిక్ అవార్డు అందజేత

ప్రజా గొంతుక న్యూస్, సూర్యా పేట: ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రైవేట్ టీచర్లకు లెక్చరర్లకు అందజేసే పాన్ ఇండియా ఐకాన్ అవార్డు సూర్యాపేట పట్టణంలోని విద్యా భారతి స్కూల్లో సోషల్ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న సిహెచ్ డి, వాసు ఎంపికయ్యారు. ఈ అవార్డు ను గుంటూరు ఎమ్మెల్సీ లక్ష్మణ్ రావు చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు.




# నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం


ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- వినాయక చవితి పండుగ సందర్భంగా అచ్చంపేట పట్టణంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నేతాజీ యువజన సంఘం స్థాపించి 38ఏండ్లు అయిన సందర్భంగా భక్తులను ఆకట్టుకునే విధంగా మండపాన్ని అలంకరించి ఆదివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంను అచ్చంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ ప్రారంభించారు. అచ్చంపేట సబ్ ఇన్స్పెక్టర్ రాములు,నేతాజీ యువజన సంఘం వ్యవస్థాపకులు మండికారి బాలాజీ,శ్రీ ఉమామహేశ్వర%శీ% మాజీ ఛైర్మన్ కందూర్ సుధాకర్, అన్నదాన నిర్వాహకులు ఓరుగంటి రమేష్ కుటుంబం,అంజనీ మాత సేవా సమితి అధ్యక్షులు రాజపుత్ర సునీతాబాయి,ప్రధాన కార్యదర్శి దాసపత్రి శకుంతల, కోశాధికారి ఓబులశెట్టి హేమలత, శ్రీ దుర్గాభవాని ఆరెకటిక మహిళా సంఘం అధ్యక్షులు మండికారి లక్ష్మీ బాయి, ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు లక్ష్మీ నారాయణ,లయన్స్ క్లబ్ నాయకులు పోల శ్రీనివాసులు,డాక్టర్ లింగాచారి, వార్డెన్ చంద్రశేఖర్,మండికారి మణికంఠ, రవి,జశవంత్,రఘు,సాయి,నవీన్, శ్రీకాంత్,జా%శీ%గీర్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఓబులశెట్టి హరికృష్ణ,అఖిల భారత ఆరె కటిక అన్నదాన సత్ర%శీ% కార్యవర్గ సభ్యులు జా%శీ%గీర్,మండికారి లక్ష్మణ్,బెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి ప్రధాన ఆస్పత్రిలో కుక్కల సంచారం....

భయభ్రాంతుల్లకు గురవుతున్న రోగులు....పట్టించుకోని అధికారులు...

ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) సెప్టెంబర్ 8/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా( కొత్తగూడెం) సింగరేణి సంస్థ 11 ఏరియాలకు చెందిన కార్మికుల కొరకు నిర్మించిన ప్రధాన ఆస్పత్రి వివిధ ప్రాంతాల నుండి కార్మికులు వారి అనారోగ్య కారణాలతో వచ్చి ఇక్కడ చికిత్స చేయించుకుని వెళ్తారు అ విషయం తెలిసిందే. సింగరేణి సమస్త వ్యాపించి ఉన్న వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు వారికున్న అనారోగ్య సమస్యలను బట్టి వార్డులలో చికిత్స చేయిస్తారు. ఈ ప్రధాన ఆస్పత్రిలో పురుషుల మెడికల్ వార్డు, స్త్రీల మెడికల్ వార్డు ,కానుపుల వార్డు, ఎముకల వార్డు, పిల్లల వార్డు ఇలా పలు వార్లలో వీరందరికీ చికిత్స నిర్వహిస్తారు .అదే వార్లలో కుక్కలు సంచారం చేయడంతో ఇక్కడ ఉండే రోగులు, రోగులకు సహాయకులుగా ఉండేవారు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ఆస్పత్రి పరిధిలో ఉన్న వివిధ కార్మిక వాడాల నుంచి పలువురు ఔట్ పేషెంట్ ఔట్ పేషెంట్లుగా వచ్చి డాక్టర్లు వర్ధ వారి సమస్యలను వివరించే మందులు తీసుకొని వెళ్తారు వారు డాక్టర్ వరదకు వెళ్లేందుకు లేక మందులు తీసుకునేందుకు క్యూ కట్టిన చోటల్లా కుక్కలు సంచారం తిరుగుతూ కారుస్తాయేమో అన్న భయంతో బిక్కుమిచ్చు అంటూ మందులు తీసుకొని వెళ్తున్నామని పలువురు ఆరోపిస్తున్నారు. ఒక రోగం కొరకు వచ్చి ఈ కుక్కల సంచారం వల్ల అవి కరిస్తే మరో రోగం వచ్చే ప్రమాదం ఉందని దీని అరికట్టాలని లేకపోతే రోగులు ఇబ్బందులు పడే పరిస్థితి నెలకొంటుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హాస్పటల్ కి సంబంధించిన ఉన్నతాధికారులు స్పందించి ఈ కుక్కల సంచారాన్ని అరికట్టే దిశగా చర్యలు చేపట్టాలని కార్మికులు కార్మిక సంఘాలు కోరుతున్నారు.



# విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుని అనుగ్రహం అందరిపై ఉండాలి

విగ్రహ దాత అర్.మంజుల రమేష్ నాయక్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :- విఘ్నాలు తొలగించే విగ్నేశ్వరుని అనుగ్రహం అందరిపై ఉండాలని విగ్రహ దాత అర్.మంజుల రమేష్ నాయక్ అన్నారు. అదివారం వినాయక చవితి పండుగను పురస్కరించుకొని బాణాల గ్రామంలో వినాయక మండపాలను విగ్రహ దాత అర్.మంజుల రమేష్ నాయక్ సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వారి దంపతులకు చెన్నకేశవ యూత్ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా విగ్రహ దాత అర్.మంజుల రమేష్ నాయక్ మాట్లాడుతూ ఆ లంబోధరుడి ఆశీస్సులతో ప్రజలంతా సకల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో, ఆయురోగ్యాలతో నిండు నూరేళ్ల సంతోషంగా ఉండాలని,అలాగే అకాల వర్షాలు తగ్గి ప్రకృతి ప్రశాంతంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో యూత్ సంఘం నాయకులు, గ్రామస్తుల తదితరులు పాల్గొన్నారు.



## మహా గణపతికి లక్ష పతి జంజం సమర్పించిన దేసు లక్ష్మణ్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గణపతి నవరాత్రులను, పురస్కరించుకొని వినాయక చవితి రోజున ఆది గణపతికి లక్ష పతి జంజం దేసు లక్ష్మణ్, శోభారాణి, దంపతులు ఇరువురు పనికర పెద్దమ్మగడ్డ పంచముఖ గణపతికి సమర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లక్ష పతి జంజం ఏదో ఒక గ్రామంలో నాయకుడికి సమర్పించడం ఆనవాయితీగా ఎంచుకొని అందులో భాగంగానే ఈ సంవత్సరం కూడా సమర్పించారు ఈ జంజం తయారు చేయడానికి సుమారు మూడు నెలలు సమయం పట్టిందని తెలిపారు వినాయకుడి మీద భారం వేసి ఎంతో భక్తి శ్రద్ధలతో దీన్ని తయారు చేశామన్నారు భద్రాద్రి సీతారామ చంద్రుడి కళ్యాణానికి కోటి తలంబ్రాలు ఎలా తయారు చేస్తారో ,అలాగే ఈ లక్ష పతి జంజాన్ని ఎంతో నియమ నిష్ఠలతో తయారు చూసామని తెలిపారు కుటుంబంతో పాటు ప్రజలందరినీ ఆడపడుచులు పాడిపంటలు అన్నదమ్ములు అందరూ సుభిక్షంగా ఉండాలని విఘ్నేశ్వరుని వేడుకున్నారు

## వర్షానికి కూలిన ఇల్లు.దంపతులకు గాయాలు.

బాధితులకు తక్షణసాయంగా బియ్యాన్ని అందజేసిన ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్.





ప్రజా గొంతుక/రంగారెడ్డి( తలకొండపల్లి ):బాధిత కుటుంబానికి అండగా ఉంటామని, వారికి ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని నంద్యాల చూస్తామని అన్నారు బీజేవైఎం.కల్వకుర్తి అసెంబ్లీ కన్వీనర్,మాజీ ఉపసర్పంచ్ పద్మ అనిల్ ముదిరాజ్. గత రెండు మూడు రోజుల నుంచి కురిసిన భారీ వర్షానికి తలకొండపల్లి మండల కేంద్రానికి చెందిన పోతుగంటి చెన్నమ్మ, యాదయ్యలకు సంబంధించిన ఇల్లు కూలి,వారికి తీవ్ర గాయాలు కావడం జరిగింది.విషయం తెలుసుకున్న మాజీ ఉపసర్పంచ్, తన మిత్రభిప్రాంతంతో కలిసి ఆదివారం దర్శించారు. ఈ విషయాన్ని సీనియర్ నాయకులు,బిజెపి కల్వకుర్తి పోరాట నాయకులు తల్లోజి ఆచారి కి చరవాణి ద్వారా సమాచారం అందించారు.ఆయన పిలుపుమేరకు గాను, తక్షణ ఆర్థిక సహాయంగా 25 కిలోల బియ్యాన్ని యాదయ్య చెన్నమ్మ దంపతులకు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ,,మండల తహసిల్దార్ ద్వారా సమాచారాన్ని ప్రభుత్వం అందించి,ప్రభుత్వం నుంచి వచ్చే ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి చేరేలా చేసి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. పద్మ అనిల్ ముదిరాజ్ తో పాటు సింగిల్ విండో డైరెక్టర్ యాదయ్య, యువ నాయకులు నూకం రమేష్, పద్మ గణేష్,వికాస్,నరేష్,రాజు,వెంకటేష్, మహేందర్,శేఖర్,మధు ఉన్నారు.

## ఉపాధ్యాయుడికి నివాళులర్పించిన ఎమ్మెల్యే టిఆర్ఆర్



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా ఉమ్మడి గండిడ్ మండలం గాదిర్యాల్ గ్రామానికి చెందిన పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు,దళిత సంఘాల నాయకులు సీనియర్ ఉపాధ్యాయుడు టి.వెంకటయ్య నిన్న సాయంత్రం గుండె పోటుతో మరణించడం జరిగింది.పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గాదిర్యాల్ లోని వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహాన్ని సందర్శించి,పూలమాల వేసి నివాళులర్పించినారు.అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.పాడే మోసి అంతిమయాత్రలో పాల్గొన్నారు.అంత్యక్రియల్లో చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి కూడా పాల్గొన్నారు.ఈ అంత్యక్రియల్లో కుల్కచర్ల మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు,దళిత నాయకులు కదుమూరి ఆనందం,ఉపాధ్యాయులు,కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న కుమ్మరి స్వామి

మృతురాలి కుటంబానికి ఆర్థిక సాయం
జిల్లా కాంగ్రెస్ యువ నాయకులు కుమ్మరి స్వామి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కులకచర్ల మండల పరిధిలోని చాపల గూడెం గ్రామానికి చెందిన దారమొని తొంబ సాయమ్మ అనారోగ్యంతో బాధపడుతూ మరణించారు.ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి మానవత్వం చాటుకొని వెంటనే స్పందించి ఆ కుటుంబానికి అంత్యక్రియల నిమిత్తం 5000 వేలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది.అదేవిధంగా మృతురాలి కుటుంబానికి మనోధైర్యం చెప్పి కాంగ్రెస్ పార్టీ నుండి అన్నివేళలా మీ కుటుంబానికి అండగా ఉంటామని మనో ధైర్యం చెప్పి ఓదార్చడంతో పాటు మన స్థానిక పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అన్నివేళలా అండగా ఉంటుందని ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాగని ఎల్లయ్య, వెంకట్ రాములు,రాములు, వెంకటయ్య, దొమ్మ వెంకట్, కుటుంబ సభ్యులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ వాసులు, కుటుంబ సభ్యులు ఉన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయురాలు అట్లూరి కవిత ని ఘనంగా సన్మానించిన మాస్టర్ మైండ్స్

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్




మాస్టర్ మైండ్స్ దిల్సుఖ్నగర్ వారి ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమంలో శాలువాహన నగర్ ముషారాంబాగ్ నోబుల్ హై స్కూల్ పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు మరియు వైస్ ప్రిన్సిపాల్ అట్లూరి కవిత కు పూల బొకే ఇచ్చి మెమొంటో , షీల్డ్ అందజేసి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కవిత మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు మంచి పౌరులుగా ఎదగాలని , విద్యార్థుల కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలియజేశారు. ఉత్తమ ఉపాధ్యాయురాలుగా గుర్తించి మాస్టర్ మైండ్స్ దిల్సుఖ్నగర్ వారి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మైండ్స్ జోనల్ ఇంచార్జ్ వెంకటేశ్వరరావు అడ్మిన్ ప్రిన్సిపాల్ మాధవ రెడ్డి నోబుల్ హై స్కూల్ కరస్పాండెంట్ రవీంద్ర ప్రిన్సిపాల్ సుధాకర్ మరియు వివిధ స్కూళ్ల ఉపాధ్యాయులు ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

## సర్వ విఘ్నాలను తొలగించు సిద్ధి గణనాథా

ఆల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు
ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



సిద్ధి గణపతి ప్రజల సర్వ విఘ్నాలను తొలగించి సర్వ శుభాలను ప్రసాదించాలని ఆల్ ఫ్రెండ్స్ యూత్ సభ్యులు అన్నారు.వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ రోడ్ అంబేద్కర్ కాలనీలో ఆల్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణేష్ మండపంలో యూత్ సభ్యులు మొదటి రోజు పూజ ఘనంగా జరిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలందరూ ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.సకల విఘ్నాలను తొలగించే దేవుడిగా దేవతలందరిలో తొలి పూజలు అందుకునే విఘ్నేశ్వరుడిగా, గణాలన్నింటికీ అధిపతి గణపతిగా గణనాథుడ్ని కొలుస్తారన్నారు.ఈ కార్యక్రమంలో రిపోర్టర్ మధుసూదన్ గౌడ్, యూత్ సభ్యులు కొండారెడ్డి సుమన్, శ్రీను,పృధ్వి గౌడ్, వంశి గౌడ్, వినయ్,విష్ణు,సురేష్, ప్రశాంత్,శివ,శివం, సాయి,హనీ,తదితరులు పాల్గొన్నారు.

## వినాయక పూజలో పాల్గొన్న తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కో-ఆప్షన్ మెంబర్ డా.యం.రాజీవ్



ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో తొలి పూజా కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :- గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో తొలి పూజా కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మెడికల్ కౌన్సిల్ కో-ఆప్షన్ మెంబర్ డా.యం.రాజీవ్ వారి సతీమణి డా.రాజీవ్ లతా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా మెడికల్ కాలేజ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## శనివారం రాత్రి అకాల వర్షానికి చామాంచు కుంట కట్ట తెగిపోవడం

ది సొంత డబ్బులతో కుంటను మరమ్మత్తులు చేసిన గుర్క శ్రీకాంత్
ప్రజా గొంతుక /రంగా రెడ్డి బ్యూరో



రంగారెడ్డి జిల్లా కట్టాల మండలంలోని చెల్లంపల్లి గ్రామంలో రాత్రి కురిసిన అకాల వర్షానికి చామాంచు కుంట కట్ట తెగిపోవడం జరిగింది విషయం తెలుసుకున్న గుర్క శ్రీకాంత్, గ్రామస్తులతో కలిసి చెరువు యొక్క పరిసర ప్రాంతాలు పరిశీలించి వారి యొక్క సొంత నిధులతో కట్ట యొక్క మరమ్మత్తులు తాత్కాలికంగా వేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ పెద్ద మోని శ్రీశైలం ప్రేమిరాజ్ నరేష్ గౌడ్ శ్రీరామలు బాలరాజ్ రమేష్ గ్రామ పెద్దలు

## ప్రాథమిక పాఠశాలకు సౌండ్ సిస్టమ్ వితరణ

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/సెప్టెంబర్ 8:-



చిన్నంబావి మండలం గడ్డ బస్వాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు స్పీకర్ (సౌండ్ సిస్టమ్) పది నుంచి పదహేను వేల విలువ చేసే మైక్, స్పీకర్ ను అదే పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి శ్రీకాంత్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు , క్లాస్ మెంట్స్ అందరూ కలిసి మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహాయశక్తుల కృషి చేస్తామన్నారు.రానున్న రోజుల్లో కూడా పాఠశాల అభివృద్ధికి మరింత సహకారం అందిస్తామని,ప్రస్తుతం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధి రోహించాలని అన్నారు.అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, శ్రీకాంత్,ను మాజీ సర్పంచ్ మందడి సత్యా రాణి, లను ఘనంగా సన్మానించడం జరిగింది.అలాగే ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్ పూర్వ విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చిన్నారులు గ్రామ మాజి సర్పంచ్ మందడి సత్యారాణి,సురేష్,అరవింద్, బాలు,మేఘ,అంజి,తదితరులు పాల్గొన్నారు.

## అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు



వలిగొండ సెప్టెంబర్ 8 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ పట్టణ పరిధిలోని మల్లికార్జున నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన అభినవ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రులలో భాగంగా యూత్ సభ్యులు కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు

## ఏకలవ్య విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే గండ్ర

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట 08/09



హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోని సెంటర్లో శాయంపేట మండల ఎరుకల (కుర్రు) సంఘం కమిటీ మరియు విగ్రహ దాత కూతాటి ప్రభాకర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఏకలవ్య విగ్రహాన్ని నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎరుకల కమ్యూనిటీ భవనానికి అందరూ కలిసికట్టుగా ఉండాలని మండలంలో కమ్యూనిటీ భవనం ప్రభుత్వం తరఫున వచ్చేలా చేస్తానని అలాగే ఏకలవ్యుడిని ఆదర్శంగా తీసుకొని ఎరుకలు ,ఎస్టీలు అందరూ కలిసికట్టుగా ఉండి రాష్ట్ర,దేశ ప్రగతికి ముందుండాలని కోరారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎరుకల సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు మండల నాయకులు కూతాటి కర్ణాకర్, కుతాటి రాజు,నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## తహశీల్దారు కార్యాలయంలో సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి// షేక్ షాకీర్//

హాలియా



నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం అనుముల (హలియా) తహశీల్దార్ కార్యాలయంలో ఇక్కట్లుఅనుముల తహశీల్దార్ కార్యాలయంలో సౌకర్యాలు లేకజనాలు ఇబ్బందులు పడుతున్నారు. దాదాపు40 ఏళ్లక్రితం నిర్మించిన ఈ కార్యాలయంలో గదులన్నీ చిన్నగాఉన్నాయి. ప్రతినిత్యం ఈ కార్యాలయానికి వందలసంఖ్యలో జనాలు వస్తున్నారు. రిజిస్ట్రేషన్లు కూడాజరుగుతుండడంతో ఇక్కడికి వచ్చే జనాలసంఖ్యరోజురోజుకు పెరుగుతోంది. కానీ కార్యాలయంలో చిన్నగదుల కారణంగా అటు ఉద్యోగులు,ఇటు జనాలకుఇబ్బందులు తప్పడంలేదు.అధికారులు స్పందించి సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుతున్నారు

## గాంధీ చౌక్ వినాయకుడిని దర్శించుకున్న జగన్..

ప్రజా గొంతుక,చౌడాపూర్:



చౌడాపూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ దగ్గర ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకున్న పరిగి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎర్రగడ్డపల్లి జగన్ ఈ సందర్భంగా వినాయక మండపం దగ్గర గణపతికి పూజలు చేసి పరిగి నియోజకవర్గ ప్రజలు,చౌడాపూర్ మండల ప్రజలను ఎల్లకాలం సుఖసంతోషాలతో చూడాలని మొక్కలు చెల్లించారు.ఈ కార్యక్రమంలో కుల్కచర్ల యువజన విభాగం మాజీ అధ్యక్షులు జంగయ్య,చౌడాపూర్ మండల యూవజన విభాగం మాజీ అధ్యక్షులు రాము,గణేష్,పరిగి సోషల్ మీడియా కన్వీనర్ భాస్కర్,భాను,భరత్ కుమార్ రెడ్డి,భాను,గాంధీ ఉత్సాహ కమిటీ సభ్యులు నవీన్,వినయ్,మణికంఠ,తదితరులు పాల్గొన్నారు.

# నిజాం ప్రభుత్వం పై సాయుధ పోరాటం చేసి రావి నారాయణరెడ్డి

నిజాం కదంబ హస్తాల నుండి తెలంగాణను విముక్తి చేసిన రావి నారాయణరెడ్డి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ సాయుధ పోరాటంలో భారత స్వాతంత్రోద్యమంలో రావి నారాయణరెడ్డి పాత్ర మనవలేనిదని సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి అన్నారు.ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ సిపిఐ కార్యాలయంలో ఆయన 35వ వర్ధంతి సందర్భంగా రావి నారాయణరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ స్థాపించి సహచర ఉద్యమకారులతో కలిసి నిజాం ప్రభుత్వంపై సాయుధ పోరాటం చేసి లక్షలాది ఎకరాలను పేదలకు పంచి నిజాం కబంధ హస్తాల నుండి తెలంగాణను విముక్తి చేసిన ఘనత రావి నారాయణరెడ్డి ది అని అన్నారు 1952లో జరిగిన ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేసి నెహ్రూ కంటే ఎక్కువ ఓట్లు సాధించడంతో ఆనాడు మొదటి పార్లమెంట్ భవనాన్ని రావి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది అని అన్నారు.భూస్వామ్య కుటుంబంలో పుట్టిన రావి నారాయణరెడ్డి దాని తాలూకు ఛాయలు ఎక్కడ కనిపించకుండా తన సొంత భూమిని పేదలకు పంచారని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి ఉడత రామలింగం కొండూరి వెంకటేష్ దొండి నరసింహ బద్దుల సుధాకర్ దాసరి అంజయ్య నీళ్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజా కార్యక్రమంలో కైలాస రామచంద్రం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 8:



మెదక్ జిల్లా.తూప్రాన్ మున్సిపల్ పరిధిలో నర్సాపూర్ రోడ్డుకు జై హనుమాన్ రియల్ ఎస్టేట్ ఆఫీస్ లో ఆదివారం సాయంత్రం బీజేపీ రాష్ట్ర నాయకులు కైలాస రామచంద్రం గణపతి అనిర్వచనం పొందిన అనంతరం కండువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఆర్ఎంపి పి.ఎం.పి డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులుఅప్సర్,రమేష్ , గరిగేనర్సింగ్ ,యాదగిరి,కుమార్,పన్నీరు రాము ,రవి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కొర్ర కృష్ణకాంత్ ను సన్మానించిన

మిర్యాలగూడ మాజీ– ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు.
(ప్రజా గొంతుక న్యూస్) షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా





నల్లగొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరధిలో అడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల మాజీ ఎంపీటీసీ కొర్ర కాంతి భర్త కొర్ర కృష్ణకాంత్ ప్రభుత్వగణిత ఉపాధ్యాయుడిగా మిర్యాలగూడ పట్టణము ప్రభుత్వ పాఠశాల నందు విధులు నిర్వహిస్తున్నారు ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా మెరుగైన విద్యను పేద పిల్లలకుఅందిస్తున్న దానికిఉత్తమ ఉపాధ్యాయునిగాఎంపిక చేసి రవీంద్రభారతి ఆడిటోరియం లో రాష్ట్ర ముఖ్యమంత్రి గారిచే తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్నారు.. ఈ సందర్భంగా మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు హౌసింగ్ బోర్డు లోని వారి స్వగృహమునకు వెళ్ళి మంచి మెలకువలతో విద్యనందిస్తున్నందుకు, వారి విశిష్ట సేవలకు గుర్తింపుకు ఫలితంగా అవార్డు పొందిన%శీ%దుకు అభినందించి శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియయజేశారు ఈ కార్యక్రమములో గంటా శ్రావణ్ రెడ్డి, పట్టణ బి ఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సక్రాం నాయక్,గవర్నమెంట్ టీచర్ స్కైలాబ్ నాయక్, శ్రీను నాయక్,వాల్య నాయక్,వెంకన్న మరియు వారి కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు..

# మృతుని కుటుంబానికి బియ్యం వితరణ

ప్రజా గొంతుక న్యూస్/లింగాలఘణపురం



మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన మెంతన అంజయ్య ఇటీవల అనారోగ్యం తో మరణించగా కాంగ్రెస్ మండల యూత్ ప్రెసిడెంట్ కంటెస్టెంట్ దామెర నవీన్ ఆదివారం వారి చిత్రపటానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి సహాయంగా 50 కిలోల బియ్యం అందించి కుటుంబానికి అన్ని విధాలుగా అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కొత్తపెల్లి యూత్ అధ్యక్షులు విష్ణు,ప్రవీణ్,అనిల్,సాయి,కిరణ్, సంతోష్,బాలరాజు,శ్రీకాంత్, రజనీకాంత్,నందకిషోర్,నెల్లుట్ల కుడికలసాయికృష్ణ ,మదంశెట్టి ఉదయ్, కొలిపాక మహేష్, ఎల్ల క్రాంతి, మెరిమెల్లి అఖిల్, కోడిదల అజయ్,వల్లాల రాకేష్, గుగ్గిళ్ళ అఖిల్ ,తదితర గ్రామస్థులు పాల్గొన్నారు.

## మద్దికుంట వి. డి. సి. ఒరగంటి నారాయణ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఊర పండుగ సంబురాలకు ముహూర్తం.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి సెప్టెంబర్ 06.24.



కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం. మద్దికుంట గ్రామం లో గ్రామాన్ని చల్లగా చూసే తల్లి. ఊరును కాపాడే తల్లి కి. నిన్న. ఆదివారం రోజున గ్రామ పెద్ద మనుషులు. విలేజ్ కమిటీ. సభ్యులు మరియు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్ద మనుషులు. కాంగ్రెస్. బి. ఆర్. ఎస్. బీజేపీ. నాయకులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలను ఆకస్మికంగా సందర్శించిన

పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజీ
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన పలు గణేష్ మండపాలను సీపీ స్వయంగా సందర్శించి, నిర్వాహకులతో మాట్లాడి అనుమతులకు లోబడి పూజా కార్యక్రమాలు నిర్వహించుకోవాలని, ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా వ్యవహరించరాదని, విద్యుదీకరణ జాగ్రత్తగా చేపట్టాలని, మండపాల వద్ద నిర్వాహకులు 24లె7 అందుబాటులో ఉండాలని, మండపాల వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, పోలీస్ అధికారులు, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటూ, పెట్రో కార్, బ్లూ క్లోట్స్ సిబ్బంది, అధికారులు, 24లె7 పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుంది అన్నారు. భక్తికి సంబంధించిన పాటలే ఉండాలి తప్ప ఇతర మతాల వారిని, ఇతర వ్యక్తులను ఇబ్బంది పెట్టే విధంగా, కించపరిచే విధంగా, లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే విధంగా ఎలాంటి గొడవలు జరిగిన చట్టపరంగా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఏమైనా అనుకోని సంఘటనలు జరిగితే తక్షణమే పోలీసు వారికి సమాచారం అందించాలని సూచించారు.

సీపీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ రమేష్, గోదావరిఖని ఇన్స్పెక్టర్ ఇంద్ర సేనా రెడ్డి పాల్గొన్నారు.

## మీకోసం మేమున్నాం టీం ఆధ్వర్యంలో సంతకు వచ్చే ఆదివాసీలకు అన్నదానం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం మీకోసం మేమున్నాం టీం నిర్వహిస్తున్న వారాంతపు అన్నదానం కార్యక్రమంలో భాగంగా, కీర్తిశేషులు ఇర్ప సమ్మయ్య జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులలి పంపిన వితరణతో చర్ల గాంధీబొమ్మ సెంటర్ వద్ద సుమారు 200 మందికి ఉచితంగా భోజనాలు పెట్టడం జరిగింది. పేదవారికి ఈ విధంగా అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని, దాతలు ముందుకు వచ్చి సహకరించాలని చైర్మన్ లయన్ నీలి ప్రకాష్ కోరారు.అదేవిధంగా గత 10 వారాలుగా ఈ అన్నదాన కార్యక్రమాలకు కూరగాయల వ్యాపారి అయిన బళ్లారి రవిలి ఉచితంగా అరటిపండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు ఇర్ప సమ్మయ్య కుటుంబ సభ్యులు. మేమున్నాం సంస్థ టీం సభ్యులు తమ సేవలందించారు.

## ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తాం...

పోత్కపల్లి ఎస్సై జి. అశోక్ రెడ్డి
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ ) మరియు పెద్దపల్లి ఏసిపి జి. కృష్ణ. సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి. ఆదేశాల మేరకు ఓదెల మండలం పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం రోజున ఎస్సై జి. అశోక్ రెడ్డి మాట్లాడుతూ,,ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాల, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారిపై, ఇన్సూరెన్స్ లేని వారిపై, నెంబర్ ప్లేట్ నిబంధనల ప్రకారం లేని, వాహనాలపై కేసులు నమోదు చేశారు. రోడ్డు భద్రత నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయడంతో పాటు జరిమానాలు విధిస్తమన్నారు. వాహనదారులు తప్పనిసరిగా వాహన ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, ఇన్సూరెన్స్ పత్రాల కలిగి ఉండాలన్నారు. ర్యాష్ డ్రైవింగ్ చేసే వారిపై, డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి లేని వారికి బండి ఇవ్వడం, మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వడం, నెంబర్ ప్లేట్ లేకుండా వాహనాల నడపడం, మద్యం సేవించి వాహనాలు నడపడం చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రదేశాలలో ,స్కూల్స్ కాలేజీ లలో ఆత్మహత్యలు డ్రగ్స్ బాల్య వివాహాలు వరకట్నం చట్టాలపై, నూతన మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఆన్లైన్,క్యూఆర్ కోడ్ , వాట్సప్ ద్వారా కూడా స్వీకరిస్తారని తెలిపారు. మహిళలు,పై ఆన్లైన్లో అసభ్యకర పోస్టులు పెట్టే సైబర్ నేరగాళ్లపై కూడా సైబర్, షీ టీమ్ సమన్వయంతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. మహిళలు షీ టీం సేవలు ఉపయోగించుకోవాలని సూచించారు.ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవలు అందిస్తామని తెలిపారు. ఎవరైనా వేధించిన, రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన విద్యార్థినిలు, మహిళలు అత్యవసర పరిస్థితులలో రామగుండం పోలీస్ కమిషనరేట్ షీ టీం నెంబర్ 6303923700 కి కాల్ చేసి, వాట్సాప్ ద్వారా సందేశం పంపించి లేదా డయల్ 100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జి. అశోక్ రెడ్డి తో పాటు ఏఎస్ఐ ఎస్. సుధాకర్. కానిస్టేబుల్స్ ఎస్. లావణ్య.ఎం రజిత.వై రాజేందర్.కె. రాజు తదితరులు పాల్గొన్నారు.

## గండీడ్ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరైన పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి





ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ సెప్టెంబర్ 8

మహబూబ్ నగర్ జిల్లా గండిడ్ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి ఈ యొక్క సమావేశంలో మాట్లాడుతూ పెద్దలు క్రీస్తు శేషులు కొప్పుల హరిశ్వర్ రెడ్డి గారి సంవత్సరికం 11 తేదీ బుధవారం పరిగి లోని ఎస్ గార్డెన్ లో ఉంటుంది కనుక అన్ని గ్రామాల కార్యకర్తలు రాగలరని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో. మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, ఉమ్మడి గండీడ్ మండలాల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెంట్య నాయక్, బిక్షపతి, అన్ని గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## 60 క్వింటాళ్ళ పిడిఎస్ రైస్

పట్టుకున్న టాస్క్ ఫోర్సు పోలీసులు.
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు .ఐపీఎస్., (ఐజీ) ఆదేశాల మేరకు ఆదివారం రోజున పెద్దపల్లి జోన్ జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి తెలుకుంటా గ్రామం లోని ఒక ఇంట్లో అక్రమంగా నిల్వ పిడిఎస్ రైస్ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు మరియు సిబ్బంది ఆకస్మిత తనిఖీ చేయగా ఒక ఇంట్లో సంచులలో నింపిన ఉన్న పిడిఎస్ రైస్ సుమారు 40 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ గలదు అట్టి పిడియస్ రైస్ ఎల్లంకి అర్జున్ కి చెందినదిగా గుర్తించడం జరిగింది. అదేవిధంగా పెద్దాపూర్ గ్రామం లో ఒక ఇంట్లో పిడియస్ బియ్యన్ని నిల్వ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీ నిర్వహించగా బ్యాగ్ లలో నింపి ఉన్న 20 క్వింటాళ్ల పిడియస్ రైస్ చందా భారతి కి చెందినవి గా గుర్తించి పిడిఎస్ రైస్ స్వాధీన పరుచుకోవడం జరిగింది.రెండు గ్రామాలలో పట్టుకొన్న 60 క్వింటాళ్ల పిడియస్ రైస్ ని తదుపరి విచారణ నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించడం జరిగిందని తెలిపారు.

## క్రీడాకారులకు ట్రాక్ దుస్తులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 8:



మెదక్ జిల్లా. శివంపేట మండలంలోని దొంతి గ్రామనికి చెందిన 30 మంది యువ క్రికెట్ క్రీడాకారులకు దొంతి కాంగ్రెస్ నాయకులు చుక్క శ్రీనివాస్ 30 మంది క్రికెట్ క్రీడాకారులకు తన సొంత డబ్బుల నుండి ట్రాక్ దుస్తులు మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు నవీన్ గుప్త గారి చేతుల మీదుగా పంపిణీ చేయించినారు.ఈ సందర్భంగా నవీన్ గుప్తా క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ యువకులను క్రీడల పట్ల ప్రోత్సహించడం అభినందియమని ఆటల వల్ల ఉపాధి అవకాశాలు కూడా దొరుకుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు మురళీకృష్ణ జగని వేణు జావేద్ వడ్ల రాజు, గంట శ్యాము పిట్ల వేణు కుమార్,జీవన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన టిపిసిసి ప్రెసిడెంట్ కలిసిన హుజరాబాద్ నియోజకవర్గ నేతలు

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట టౌన్

నూతన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టిపిసిసి)అధ్యక్షుడిగా నియమితులైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాదులోని తన నివాసంలో కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, పీసీసీ మెంబర్ పత్తి కృష్ణారెడ్డి, చెల్పూర్ మాజీ సర్పంచ్ నేరేల్ల మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట నాయకుడు గూడూరి స్వామిరెడ్డి, రమేష్ లు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కు బోకే అందించి శాలువా కప్పి సన్మానించారు. అలాగే హైదరాబాద్ లో నూతన%శీ%గా వ్యవసాయ కమిషన్ చైర్మన్ గా నియమితులైన ఎం కోదండరెడ్డిని కలసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో స్థానిక సంస్థలతో పాటు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించేలా మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కష్టపడి పని చేస్తామని వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు ఉంటుందని దానికి మహేష్ కుమార్ గౌడ్ పిసిసి ప్రెసిడెంట్ కావడమే ఉదాహరణ అని అన్నారు.



# నిండు కుండలా నాగార్జున

## సాగర్ జలాశయం

(ప్రజా గొంతుక న్యూస్) నాగార్జున సాగర్ నియోజక వర్గం ప్రతినిధి //షేక్ షాకీర్



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ డ్యామ్ గేట్లనుఎత్తిదిగువకునీటిని విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలోఆదివారం సెలవు దినం కావడంతో నాగార్జునసాగర్ డ్యామ్ వద్దకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణరాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలోపర్యాటకులుతరలివచ్చారు. ఎగువ నుంచిభారీగా వరదవస్తుండటంతో సాగర్ ప్రాజెక్టుగేట్ల నుంచిదిగువకు నీటి విడుదల సాగుతుంది.ప్రాజెక్టు24 క్రస్ట్ గేట్ల నుంచి దిగువకుపరవళ్లుతొక్కుతున్న కృష్ణమ్మ జలసోయగాలుచూసేందుకు సందర్శకులుసుదూరప్రాంతాల నుంచి తరలి వస్తున్నారు. ప్రధానడ్యామ్,పవర్ హౌస్ సందర్శనతో పాటుఎత్తిపోతల,బుద్ధవనం లను సందర్శిస్తున్నారు.పర్యాటకులు డ్యామ్ క్రస్ట్.గేట్లద్వారాజాలువారుతున్న కృష్ణమ్మ అందాలను వీక్షిస్తూసెల్ఫీలు దిగుతూ సరదాగా గడిపారు.వర్షాలుకురవడంతో పెద్ద ఎత్తున జలాశయానికి నీరుచేరింది.ఎగువన ఉన్న శ్రీశైలంజలాశయానికి భారీగా వరదనీరు చేరడంతోఅన్ని గేట్లు ఎత్తి దిగువకు వదిలారు. దీంతోనాగార్జునసాగర్ డ్యామ్ నిండుకుండలామారింది. కృష్ణానది పరివాహక ప్రాంతాల్లోకురుస్తున్న వర్షాలతో నాగార్జునసాగర్ కువరద ప్రవాహం కొనసాగుతుంది. సాగర్ కుఇన్ఫ్లో 2,99,236 లక్షల క్యూసెక్కుల నీరువస్తుండగా అంతేస్థాయిలో దిగువకు నీటినివిడుదల చేస్తున్నారు. ఈసందర్భంగాఅధికారులు 24 గేట్లు ఎత్తి2,99,236క్యూసెక్కుల నీటిని విడుదలచేస్తున్నారు.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 590అడుగులు కాగా ప్రస్తుతం 589.8 అడుగులవరకు నీరు ఉందని అధికారులు తెలిపారు.అదేవిధంగా సాగర్ పూర్తిస్థాయి నీటి నిల్వసామర్థ్యం 312 టీఎంసీలకు.ప్రస్తుతం311.44 టీఎంసీల నీరునిల్వఉందనివెల్లడించారు.

## జిట్టా బాలకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమ నాయకులు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి కుటుంబ సభ్యులను పరామర్శించిన. కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణారావు మరియు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు రవిశంకర్ కలసి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు భువనగిరి మున్సిపల్ కౌన్సిలర్ గోమారి సుధాకర్ రెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి జనగాం మహేష్ సిరిపంగా సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించిన వినయక మండపల కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి, రంగంపల్లి మరియు సుల్తానాబాద్ పట్టణంలోని వినయచవితి సందర్భంగా పలు వినాయక మండపాలను సందర్శించి ఆ విగ్నేశ్వర స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాలల్లో పాల్గొన్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణా రావుతదుపరి పలు వినయక మండపల కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించారు..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పలు వినాయక మండపల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

## భారీ వర్షాల దృష్ట రాబోవు రెండు రోజులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎస్ఐ ఏటూర్ నాగారం తాజుద్దీన్




ఏటూరునాగారం // ప్రజా గొంతుక // సెప్టెంబర్ (08): గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మరో రెండు రోజులపాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ఏటూరు నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ ఆదేశాల మేరకు.ఏటూరు నాగారం. సీఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకుప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరిన ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ గారు తెలియజేశారు. ఇందుమూలంగా ఎస్సై తాజుద్దీన్ ఏటూర్ నాగారం గారు ప్రజలకు తెలియజేస్తూ భారీ వర్షపాతం నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని అత్యవసరమైతే తప్ప ఇంటి నుండి బయటకు రావద్దని ఎట్టి పరిస్థితుల్లో వాగులలో రిజర్వాయర్లలో చేపల వేటకు వెళ్లకూడదని వాగులు దాటే ప్రయత్నం అసలు చేయకూడదని ఆకస్మికంగా వరద పెరిగే అవకాశాలు ఉన్నాయని భారీ వర్ష సూచన కారణంగా పిడుగులు పడే అవకాశం ఉన్నందున పశువుల కాపరులు అడవులలోకి వెళ్లకూడదని తడిదనం వల్ల విద్యుత్ ఘాతానికి లోనయ్యే అవకాశం ఉన్నందున విద్యుత్ స్తంభాలను ముట్టుకోరాదని శిథిలావస్థలో ఉన్న నివాసాలలో ఉంటున్న వారు వెంటనే ఖాళీ చేసి తమ బంధువుల ఇల్లలోకి గాని రక్షణ శిబిరాలలోకి గాని వెళ్లాలని ఎస్సై తాజుద్దీన్ గారు తెలియజేశారు.

# కాంగ్రెస్ నాయకుల కనుసన్నుల్లో ప్రభుత్వ అధికారులు...

బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



కాంగ్రెస్ నాయకుల కనుసన్నుల్లో ప్రభుత్వ అధికారులు పనులు చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ద్వజమెత్తారు. ఆదివారం ఆయన నివాసంలో జరిగిన నియోజకవర్గస్థాయి కార్యకర్తల సమావేశం అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గుజ్జుల మాట్లాడుతూ,, కాంగ్రెస్ పార్టీ చోటామోటా నాయకులు ఆదేశిస్తే గానీ ప్రభుత్వ అధికారులు పనిచేయకపోవడం దుర్మార్గమన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కాంగ్రెస్ నాయకుల కొమ్ముకాయడాన్ని తప్పుపట్టారు. ఇలాంటి సంఘటనలు పునరావృతమయితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు.

హైడ్రా బాధితులకు పునరావాసం..

చెరువులు, కుంటలపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామన్న గుజ్జుల, ఆక్రమణల పేరుతో పేదల పొట్టకొట్టొద్దని హితవు పలికారు. ప్రభుత్వ స్థలాల్లో ఇండ్లు కట్టినట్లు తేలితే వారికి పునరావాసం కల్పించిన తర్వాతే ఖాళీ చేయించాలని సూచించారు. చెరువు భూముల్లో వెంచర్లు వేసిన రియల్ వ్యాపారులపై, ధనవంతుల పట్ల ఉపేక్షించకుండా కొరడా ఝుళిపించాలని డిమాండ్ చేశారు. పటిష్ట ప్రణాళికతో సభ్యత్వం.. దేశవ్యాప్తంగా బిజెపి నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమం వేగంగా సాగుతోందని, కోట్లాదిమంది కార్యకర్తలు, అభిమానులు స్వచ్ఛందంగా ఆన్ లైన్ ద్వారా సభ్యత్వాన్ని పొందుతున్నారని గుజ్జుల వివరించారు. ఇప్పటికే రాష్ట్రంలో అధిక స్థాయిలో సభ్యత్వం నమోదయ్యిందని, బూతుల వారిగా టార్గెట్లు పెట్టుకొని పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గడిచిన, అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి గణనీయమైన ఓట్లను సాధించిందన్న ఆయన, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో నాయకులు మీస అర్జున్ రావు, కన్నం అంజయ్య, ఠాకూర్ రాంసింగ్, శిలివేరు ఓదెలు, పల్లె సదానందం, మహేందర్ యాదవ్, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, అక్కెపల్లి క్రాంతి, జంగా చక్రధర్ రెడ్డి, బెజ్జంకి దిలిప్ కుమార్, పెండ్యాల కుమార్, మౌటం నర్సింగం, శాతరాజు రమేష్, ఎండి ఫహీం, గర్రెపల్లి నారాయణ, మంథని క్రిష్ణ, మొలుగూరి రాజవీరు, దాసరి హరిక్రిష్ణ యాదవ్, తూడి రవీందర్, కరె విజ్జులు, ములుకోజు వెంకటేశ్వర్లు, చంద్రమౌళి, రాజన్న, చకినపల్లి శంకరాచారి, ఎండి రఫీక్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు సమాజానికి చికిత్స చేసే డాక్టర్లు.రేవంత్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



రవీంద్రభారతి కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ

వారి సంక్షేమం కోరుతూ ఇళ్ల స్థలాలు కేటాయించాలని ఆనాడు వైఎస్ఆర్ నిర్ణయం తీసుకున్నారు.జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఎలాంటి శశబిషలు లేవు.మీ సమస్యకు మా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిస్తోంది.వృత్తిపరమైన గౌరవాన్ని ఎవరూ పెంచరు. అది మనకు మనమే పెంచుకోవాలి.ప్రజాభిప్రాయం, జర్నలిస్టుల సూచనలతో ప్రజా ప్రభుత్వం ముందుకు వెళుతోంది.వ్యవస్థలపై నమ్మకం పెంచాలన్నదే మా ప్రభుత్వ విధానం.జర్నలిజం కూడా వ్యవస్థల్లో ఒక భాగమే.ఆనాడు రాజాకీయ పార్టీలు సిద్ధాంత భావజాల వ్యాప్తి కోసమే పత్రికలు ఏర్పాటు చేసుకునేవి.కానీ ఈరోజుల్లో కొందరు చేసే పనులతో జర్నలిస్టులందరికీ చెడ్డపేరు వస్తోంది.కొంతమంది జర్నలిస్టు పదం అర్థాన్నే మార్చేస్తున్నారు.భాష విషయంలోనూ కొన్ని పత్రికలు గీత దాటుతున్నాయి.ముఖ్యమంత్రి హోదానూ అవమానపరిచేలా వ్యవహరిస్తున్నారు.కేవలం రాజకీయ పార్టీల యజమానులను రక్షించేందుకే వారు ప్రాధాన్యతనిస్తున్నారు.అలాంటి వారిపై తీసుకునే చర్యలను నిజమైన జర్నలిస్టులు ఆపాదించుకోవద్దు.నిజమైన జర్నలిస్టులను కాపాడుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది.ఆరోగ్య భద్రత కార్డులు, అక్రిడేషన్ ఇతర సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం మీడియా కాడమీ కొత్త విధి విధానాలు తయారు చేయాలని ఆదేశిస్తున్నా.వాటికి కేబినెట్ ఆమోదం తెలిపే బాధ్యత మేం తీసుకుంటాం.మీడియా అకాడమీకి స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి రూ.10కోట్లు ఇస్తున్నా..ఇళ్ల స్థలాల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దు.

అర్హులైన వారిని ఫ్యూచర్ సిటీలో భాగస్వాములను చేస్తాం

# అవినీతి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి...ఎస్పీ బొంకూరి సుదర్శన్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ తెలంగాణా లిమిటెడ్ విద్యుత్ వినియోగదారులకు మరింత మెరుగైన నాణ్యమైన సేవలు అందించడానికి సంస్థ కట్టుబడి ఉన్నదని , సేవలు అందించే క్రమంలో సంస్థ సిబ్బంది వినియోగదారులకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తిస్తే ఉపేక్షించబోమని యాజమాన్యం తేల్చిచెప్పింది .సంస్థలో అవినీతి నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించామని, టీజీనపీడీసీల్ సంస్థకు సంబంధించిన సిబ్బంది, అధికారులు అవినీతికి పాల్పడుతూ సేవలకు ప్రతిఫలంగా లంచం అడిగితే, విజిలెన్స్ వింగ్ ఆధ్వర్యంలో పర్యవేక్షించబడుతున్న ఈ నంబరుకు 9281033233, అలాగే అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు కాల్ చేసి కూడా ఫిర్యాదు చేయగలరని తెలిపారు. సంస్థ పరిధిలో విద్యుత్ వినియోగదారులకు ఉత్తమమైన సేవలలో భాగంగా కాల పరిమితికి సిటిజన్ చార్టర్ లోబడి సేవలు అందించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని పేర్కొన్నారు.వినియోగదారుల ఫిర్యాదులను పరిష్కరించడానికి “ఎన్పీడీసీఎల్ గ్రీవియన్స్ పోర్టల్ “పెట్టడం జరిగిందని ఇందులో సమస్యలను పరిష్కరించుకోవచ్చని వివరించారు.లంచం ఇవ్వకండి మాకు సమాచారం ఇవ్వండి అని 16 సర్కిళ్ల పరిధిలో అన్ని కార్యాలయాల్లో, సబ్ స్టేషన్ లలో పోస్టర్లను ఇదివరకే పెట్టడం జరిగిందని చెప్పారు. ఎవరైనా లంచం అడిగిన అందులో పొందు పరచబడిన నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు . అవినీతి రహిత సమాజము లో భాగంగా విద్యుత్ వినియోగదారుల సౌకర్యార్థం ఈ పోస్టర్లను అతికించడం జరిగిందని అన్నారు . సంస్థ పరిధిలో అవినీతి రహిత వాతావరణం కల్పించడానికి, వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించడానికి యాజమాన్యం నిబద్ధతతో పనిచేస్తున్నదని , వినియోగదారులకు సేవల విషయంలో ఇబ్బంది కలిగేలా ప్రవర్తించడం మరియు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని ఎస్పీ బొంకూరి సుదర్శన్ ఒక ప్రకటనలో తెలిపారు.

# మృతుల కుటుంబాల పరామర్శ

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన జంగిటి విద్యనాథ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం







జనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం,గోపాల్ నగర్ గ్రామంలో నసిరుద్దీన్ కుమారుడు యువకుడు షాకీర్ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో జంగిటి విద్యనాథ్ ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని తెలియజేశారు.చిన్నరాంచర్ల గ్రామం లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యబాపురెడ్డి ,మామ ఉపాధ్యాయుడు పిన్నింటి మాధవరెడ్డి రిటైర్డ్ మృతి చెందగా, చిన్న రామచర్ల గ్రామంలో వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పరామర్శించారు.బండనగరం గ్రామంలో కాంగ్రెస్ జిల్లా నాయకులుఇజ్జగిరి రాములు తండ్రి ఇజ్జగిరి బాలయ్య నిన్న రాత్రి అకాల మరణం చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, జంగిటి విద్యనాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, అల్వాలఎల్లయ్య, జిల్లా సందీప్,మహమ్మద్ మసూద్, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కొప్పుల శ్రీధర్,దాచేపల్లి నర్సింగరావు,దిడిగా రమేష్,మాజీ సర్పంచ్ ఆముదాల మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్, ఎద్దు హరీష్, ఇజ్జగిరి పరుశురాములు, నిడిగొండ సత్తయ్య, చల్ల సురేందర్ రెడ్డి, చల్ల సుధాకర్ రెడ్డి,గంగరబోయినమహేందర్ ,ఎల్లయ్య ,చింతల కర్ణాకర్, పర్వతం యాదగిరి , బొట్టు సుధాకర్ తదితరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సుమారు 60 క్వింటాళ్ళ పిడిఎస్
# పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు.



**ప్రజా గొంతుక న్యూస్/ జూలపల్లి**

రామగుండము పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాసులు ఆదేశాల మేరకు ఆదివారం రోజున పెద్దపల్లి జోన్ జూలపల్లి పోలీస్ స్టేషన్ పరిధి చుట్టప్రక్కల ప్రాంతాల నుండి తక్కువ ధరలకు కొనుగోలు చేసి తెలుకుంట గ్రామం లోని ఒక ఇంట్లో అక్రమంగా నిల్వా పిడిఎస్ రైస్ ఉంచారనే నమ్మదగిన సమాచారం మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులు,సిబ్బంది ఆకస్మిత తనిఖీ చేయగా ఒక ఇంట్లో సంచులలో నింపిన ఉన్న పిడిఎస్ రైస్ సుమారు 40 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ ఎల్లంకి అర్జున్ కి చెందినదిగా గుర్తించారు. పెద్దాపూర్ గ్రామం లో టాస్క్ ఫోర్సు సిబ్బంది తనిఖీ నిర్వహించగా బ్యాగ్ లలో నింపి ఉన్న 20 క్వింటాళ్ల పిడియస్ రైస్ చందా భారతి కి చెందినవి గా గుర్తించి పిడిఎస్ రైస్ స్వాధీన పరుచుకున్నారు.రెండు గ్రామాలలో పట్టుకొన్న 60 క్వింటాళ్ల పిడియస్ రైస్ ని తదుపరి విచారణ నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్ వారికీ అప్పగించారు.

# అంగరంగా వైభవంగా పద్మశాలీల బోనాలు





**ప్రజా గొంతుక జనగామ**

జనగామ జిల్లా కేంద్రం లో పద్మశాలి కులస్తులు బోనాల పండగను ఘనంగా నిర్వహించారు. దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం సంప్రదాయ పద్ధతిగా వినాయక చవితి పండగ తర్వాత నిర్వహించే పద్మశాలీ కులస్తులు అందరు ఇంటింటికీ బోనం ఎత్తుకుని పోచమ్మ తల్లులకు మొక్కులు సమర్పించారు.ఆనవాయితీగా వస్తున్న బోనాల పండుగను అందరు ఐక్యమత్యంగా నిర్వహించారు. పోచమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా కార్యదర్శి మదాసు ఎల్లయ్య జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ దూడక నవీన్, చింతకింది హరి, బూరెల వెంకటేశ్వర్లు, గడ్డం రమేష్,మాదాసు శ్రీకాంత్, ప్రభాకర్ సర్ ,వల్లల బానుచందర్, పిట్టల రవీందర్,చింతకింది నవీన్,మదాసు రాజు,అందే సోమ నర్సయ్య, అమంచ రమేష్, రాచర్ల వెంకటేష్, లోక సునీల్ సాగర్, చింతకింది సతీష్, అందే సంపత్ గర్దాసు సంతోష్,దూడక ఆంజనేయులు , మహేందర్, ప్రసాద్, పిట్టల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను
# ఓదార్చిన కొమ్మూరి



**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

బచ్చున్నపేట మండలం,చిన్నరాంచర్ల గ్రామం లో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్య మామ,



మాజీ సర్పంచ్ పిన్నింటి బాపురెడ్డి తండ్రి ఉపాధ్యాయుడు పిన్నింటి మాధవరెడ్డి రిటైర్డ్ మృతి చెందగా, చిన్న రామచర్ల గ్రామంలో వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబ సభ్యులను జనగామ డిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పరామర్శించారు.జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బండనాగరం గ్రామంలో,కాంగ్రెస్ జిల్లా నాయకులు,ఇజ్జగిరి రాములు, మహేందర్, వారి తండ్రి ఇజ్జగిరి బాలయ్య అకాల మరణం చెందడంతో విషయం తెలుసుకున్న డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, చేర్యాల మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట్ ,లు వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి అల్వాల ఎల్లయ్య, మహమ్మద్ మసూద్, కాంగ్రెస్ నాయకులు జిల్లా సందీప్,మాజీ సర్పంచ్ ఆముదాల మల్లారెడ్డి, జ్యోతి భాస్కర్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఇజ్జగిరి పరుశురాములు, నిడిగొండ సత్తయ్య, ఇజ్జగిరి తిరుపతి, చల్ల సురేందర్ రెడ్డి, చల్ల సుధాకర్ రెడ్డి, బాల్ రాజు, ఆరెళ్ల భాస్కర్, మాజీ ఎంపీటీసీ నీలా రమేష్,తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ లో శ్రీ వినాయక మిత్ర బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి పూజలు...



# ఘనంగా పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు





**ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.**

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకు లు శాలువలతోసన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బచ్చన్నపేట మండల కేంద్రంలో పార్టీ అధికారంలో లేనప్పుడు పార్టీ బలోపేతానికి కృషి చేసిన వ్యక్తి కోడూరి మాత్మ చారి అని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భం గా బాలకిషన్ గౌడ్ ,చెరుకూరి శ్రీనివాస్, మోహన్ రెడ్డి, దాచేపల్లి రాజయ్య, అల్వాల రమేష్, నరేష్, పులిగిల్ల కనకయ్య, నీల కృష్ణవేణిమల్లేశం , కంఠం కరుణాకర్, మచ్చ సందీప్ తదితరులు పాల్గొన్నారు.